ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

గురువారం 28-05-2026 పేజీలు : 16

### దౌల్తాబాద్ జోగిపేట్ ప్రధాన రహదారిపై వరి దానినికొనుగోలు చేయాలని రైతుల

## ధర్నా – రాస్తారోకో



10 పేజీలో...

## ఇంటి ముందు నిద్రిస్తున్న మహిళ నుండి తులాల బంగారు గొలుసు దొంగతనం

**వెంటనే స్పందించిన పోలీసులు బాధితురాలు అక్క కూతురే దొంగతనం చేసినట్టుగా వెల్లడి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని బుధవారం రోజున ఉదయం సమయంలో పోతారం (యస్) గ్రామంలో ఇంటి ముందు వరండాలో నిద్రిస్తున్న మహిళా మెడలో నుండి నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు, చెవి కమ్మలు మరియు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెల్లినారని సమాచారం అందడంతో వెంటనే హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మా రెడ్డి తన సిబ్బందితో నేర స్థలానికి వెళ్లి అక్కడే భాదితురాలు బొయిని మంజుల నుండి ధరఖాస్తు తీసుకొని (ఆన్ సైట్ ) కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా విచారణలో బాధితురాలి యొక్క స్వంత చెల్లె అయిన బొయిని విజయ భారతి మరియు ఆమె నాల్గవ అక్క కూతురు (మైనరు) సహాయంతో భాదితురాలు ఇంటి ముందు వరండాలో గాడ నిద్రలో ఉన్న సమయంలో రాత్రి అందాజ రెండున్నర గంటల సమయంలో వైరు కట్టర్ ద్వారా బాధితురాలి యొక్క మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు, బంగారు చైన్ కట్ చేసి, తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా బయటి వాళ్ళు ఎవరో దొంగతనం చేసినట్లు నమ్మించడానికి నాల్గవ అక్క కూతురు (మైనరు) యొక్క చెవి కమ్మలు కూడా తీసి మొత్తం కలిపి ప్లాస్టిక్ కవర్ లో పెట్టి ఇంటి ముందు ఉన్న



లంద గోళం కింద దాచి పెట్టినట్లు తెలిపారు. నిందితురాలుని అరెస్ట్ చేశారు. కేసును త్వరగా చేదించడంలో ప్రతిభ కనబర్చిన హుస్నాబాద్ సీఐ కొండ్రు శ్రీను, యస్ఐ పాకాల లక్ష్మా రెడ్డి, మరియు సిబ్బంది కానిస్టేబుల్ నీలం సంపత్, నంగునూరి నరేష్ లను హుస్నాబాద్ ఏసిపి సౌడారపు సదానందం అభినందించారు.

## రైతు గోస
## బీజేపీ భరోసా యాత్ర



2 పేజీలో...

## విజయాలకు నిలయంగా ఎక్సలెంట్ భాషా హైస్కూల్...

- ఫైలెట్ కాలనీ మొదలుకొని ఎనిమిది బ్రాంచ్లుగా ఏర్పడ్డ ఎక్సలెంట్ విద్యా సంస్థలు..
- మూడు దశాబ్దాలుగా చెరగని ముద్ర వేసుకున్న ఎక్సలెంట్ విద్యాసంస్థలు.
- పోటీ పరీక్షల్లో సాటిలేని విద్యాసంస్థ వరసగా 4 స్టేట్ ర్యాంకులు..
- తల్లిదండ్రుల నుండి అనుకూలమైన ఫీజులు తీసుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ..
- తండ్రి అఫ్జల్ భాషా ఆశయాలను నెరవేరుస్తున్న తనయులు.
- ఎక్సలెంట్ స్కూల్ వ్యవస్థాపకులు అఫ్జల్ భాషా పేరు మీదగా బయ్యారం బ్రాంచ్..
- ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పై విజన్ ఆంధ్ర అందిస్తున్న ప్రత్యేక కథనం..



పినపాక, మే 27(విజన్ ఆంధ్ర): పినపాక మండలం మారుమూల వెనుకబడిన ప్రాంతం ఇక్కడ పిల్లలకు కార్పొరేట్ చదువులంటే కలగానే ఉండేది ఎవరో బడా బాబుల పిల్లలు భూస్వాముల పిల్లలు మాత్రమే జిల్లా దాటి హైదరాబాదు, విజయవాడ ప్రాంతాల్లో కార్పొరేట్ విద్యాభ్యాసం పూర్తి చేసే వారు అలాంటివారు పదుల సంఖ్యలో మాత్రమే ఉండేది. అది ఒక దశాబ్ద కాలం పై మాట ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో పినపాక మండలంలో విద్యావంతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో తల్లిదండ్రుల నుండి అనుకూలమైన ఫీజులు తీసుకుంటూ విద్యార్థులను విద్యాబుద్ధులతో తీర్చిదిద్దుతున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ పై విజన్ ఆంధ్ర ప్రత్యేక కథనం...

14 పేజీలో...

## ఉట్నూర్ ఆర్డీఓగా మోహన్ సింగ్

ఉట్నూర్, మే 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా మోహన్ సింగ్ బాధ్యతలు స్వీకరించిన నేపధ్యంలో బుధవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ శాఖ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించి శుభాకాంక్షలు తెలిపారు.



## మీ సురక్ష పై అవగాహన
## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి సీపీ సుమతి




13 పేజీలో...

# రైతు గోస బీజేపీ భరోసా యాత్ర

భూపాలపల్లి జిల్లా: 27 మే ( విజన్ ఆంధ్ర ) గణపురం మండలం చేల్పూర్ గ్రామంలో ని పర్యటించారు బిజెపి రాష్ట్ర నాయకత్వం గణపురం మండలం చెల్పూరు రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రంని సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న బీజేపీ నేతల బృందం

ఐకేపీ కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ట్రార్పాలిన్ , గన్ని సంచులు సకాలంలో అందించాలనీ, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యానికి మద్దతు ధర కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు యాత్ర ముగించుకొని హైదరాబాద్ కు చేరుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు వరి ధాన్యం కొనుగోలుపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ..,పైడి రాకేష్ రెడ్డి, కాటిపల్లి వెంకట రమణా రెడ్డి , రామారావు పటేల్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి కిసాన్ మూర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవ తారక రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి ఇంచార్జి చందుపట్ల కీర్తి రెడ్డి,జిల్లా అధ్యక్షులు నిషిదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి సార్లు జర మా ఆరోగ్యం గురించి పట్టించుకోండ్లి సార్లు



భూపాలపల్లి జిల్లావే 27(విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి మండలం కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామ పంచాయతీ లో ఓ్‌చ్ఆర్ ట్యాంక్ లను ప్రతి పదిరోజులకు ఒకసారి శుభ్రపరచాల్సింది కానీ సుమారు రెండు సంవత్సరాలుగా ఓచ్ఆర్ ట్యాంక్‌లో రోజు కోతులు స్నానములు చేస్తూ పాకూరు పేరుకుపోయి అత్సవ్యస్తంగా నీరు కలుషితమయి ట్యాంక్ వాటర్ నే త్రాగుతూ జీవిస్తున్నారు. అనేక మార్లు పంచాయతీ కార్యదర్శి సంప్రదించిన స్పందించడం నూతన పాలకవర్గం వచ్చి సుమారు ఆరు నెలలు అవుతున్న కనీసం త్రాగునీటి సమస్య పట్ల పరిష్కారాన్ని చూపడానికి ముందడుగు వేయడం లేదు అని గ్రామ ప్రజలు వాపోతున్నారు గ్రామంలో సైడ్ డ్రైనేజ్ లేక ఎండల్లో కూడా మురుగు నీరు పేరుకొని దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి పంచాయతీ కార్యదర్శి ఇకనైనా నైతిక బాధ్యతగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కారేపల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

కారేపల్లి,మే28 (విజన్ ఆంధ్ర) వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,దివంగత బాణోత్ మదన్‌లాల్ ప్రథమ వర్ధంతి కారేపల్లి మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..గిరిజనులకు ప్రాధాన్యతను కల్పిస్తూ కార్యకర్తలను బిఆర్ఎస్ నాయకులను తమ తోబుట్టువులే ఆదరించిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అకాల మృతి తీరనిలోటని అన్నారు. ఆయన పార్టీ పట్ల సూచించిన నీబద్ధత, కచ్చితత్వం,ఆశయాలే ప్రధాన లక్ష్యంగా భావిస్తూ పార్టీనీ నియోజకవర్గంలో అభివృద్ధి పరుస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా నాయకులు గౌసుద్దీన్, మాజీ జడ్పిటిసి ఉన్నం



వీరేందర్,వాంకుడోత్ జగన్ నాయక్, మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, తాతా వెంకన్న, డొంకెన రవీందర్,అబ్దుల్ వహీద్, ఎండి ఖలీల్ ఉల్లా ఖాన్,జుంకీలాల్, రామచంద్రయ్య,గంగరబోయిన మురళి, దానబోయిన సమ్మయ్య,చింతల సంపత్,పేర్ని వెంకటేశ్వర్లు,రాములు తదితరులు పాల్గొన్నారు.

# లికల్లూరు మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్‌లిలి

కల్లూరు, మే 27(విజన్ అంధ్ర ) : ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలనే లక్ష్యంతో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను క్షేత్రస్థాయిలో సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానంగా డ్రైనేజీల పరిస్థితి, చెత్త నిల్వలు, మురుగునీటి ప్రవాహం మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

పలు ప్రాంతాల్లో డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడం వల్ల మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతున్నట్లు గుర్తించిన అధికారులు, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి నిల్వలు ఏర్పడకుండా, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా సానిటరీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. వార్డు స్థాయిలో ప్రతిరోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని, డ్రైనేజీలలో చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే ప్రజలు కూడా చెత్తను రోడ్లపై, డ్రైనేజీలలో వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రజల ఆరోగ్యమే మున్సిపాలిటీకి ముఖ్యమని పేర్కొంటూ, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కల్లూరు మున్సిపాలిటీని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ తెలిపారు. ప్రజల సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ యాస శ్రీకాంత్ నాగమణి, ఉబ్బన రాంబాబు , సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె

జన్నారం, మే 27 (విజన్ ఆంధ్ర) : ఐకెపి వివోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక స మ్మెకు దిగారు. జన్నారం మండలంలోని వివోఏలు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలోని గ్రామీ ణ పేదరిక నిర్మూలాన సంస్థ కార్యాలయం ముందర చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో పదవరోజు కు చేరింది .ఈ సందర్భంగా వివోఏల సంఘం మం డల అధ్యక్షురాలు దుంపల విజయ మాట్లాడుతూ ప్రభుత్వం వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం కింద 26 వేలు ఇవ్వాలని అదేవిధం గా 58వ జీవో ను సవరించి వివోఏలకు ఆరోగ్య భ ద్రత, ఉద్యోగ భద్రత, హెచ్ ఆర్ పాలసిలతో పాటు అర్హులైన వివోలకు సిసిలుగా పదోన్నతులు కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వివోఏ లు పాల్గొన్నారు.

# కొండగట్టు క్షేత్రంలో బాంబ్ డాగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు

మల్యాల, మే 27 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలం కొండగట్టులో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి. స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఈ భద్రతా తనిఖీలు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఆలయ ప్రాంగణం, భక్తుల విశ్రాంతి గదులు, ప్రసాద విక్రయ శాలలు, మరియు క్యూలైన్ల పరిసరాలను మెటల్ డిటెక్టర్లు, శిక్షణ పొందిన పోలీస్ శ్వానాల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వస్తువులు, లగేజీలను నిశితంగా పరిశీలించారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం జరిగేలా నిరంతరం భద్రతా నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు పేర్కొన్నారు.

# కొండగట్టు అంజన్న నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం

మల్యాల, మే 27 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని బుధవారం కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వాస్తవ్యులు వి. శ్రీరాములు తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు స్వాగతం పలికారు. శ్రీరాములు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు జితేంద్ర ప్రసాద్ వారికి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం, కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచితంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రం కోసం వి. శ్రీరాములు తన కుటుంబం తరపున రూ.50,000 (యాభై వేల రూపాయలు) నగదు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ మేరకు వారు విరాళానికి సంబంధించిన రశీదును అందుకున్నారు. భక్తులకు అన్నదానం చేయడం అపరిమితమైన పుణ్యఫలాన్ని ఇస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ



కార్యనిర్వహణాధికారి హరిహర్‌నాథ్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగ విత్తనాల అందజేత



కల్లూరు, మే 27(విజన్ అంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు సబ్సిడీ పై జీలుగా విత్తనాలు అందజేయడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్,వ్యవసాయ శాఖ అధికారి రూప తెలిపారు.

సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీ పై జీలుగ ( పచ్చి రొట్ట ) విత్తనాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు ప్రవేశ పెడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే పొలాల లో వరి కొయ్యల కు నిప్పు పెట్టడం వల్ల భూమి లో సారవంతం తగ్గి పంట దిగుబడి తక్కువ వస్తుంది అని, వరికోయ్యలకు నిప్పు పెట్టడం వల్ల కాలుకుంటూ చుట్టు పక్కల తోటలు,బోర్లు, పైప్ లైన్లు కాలిపోయి ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున రైతులు వరికొయ్యలకు మంట పెట్టవద్దు అని వారు చూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పిఎసిఎస్ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, వార్డు కౌన్సలర్ ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఒక్క పక్క లో వోల్టేజితో..మరో పక్క విద్యుత్ కోతలతో -ముష్టికుంట్లలో విద్యుత్ సమస్యలతో ప్రజల ఇక్కట్లు

బోనకల్, మే 27 (విజన్ ఆంధ్ర) మండంలోని ముష్టికుంట్లలో ఒక పక్క లో వోల్టేజి, మరో విద్యుత్ కోతలు ప్రజలు తీవ్రంగా వేధిస్తున్నాయి. రోహిణి కార్తె కావడంతో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంది. దీంతో ఉక్కపోత మరింత ఇబ్బందికరంగా మారింది. సమాచారం లేని విద్యుత్ కోతలకు వృద్ధులు, బాలింతలు, చిన్నారులు, రోగులు ప్రాణసంకటంగా మారుతుంది. మండలంలో 18 వేలు విద్యుత్ మీటర్లు ఉండగా, 16 వందల విద్యుత్ మీటర్లు ముష్టికుంట్లలో ఉన్నాయి. లో వోల్టేజీ సమస్య తీరాలంటే ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం పెంచాలి, పాత వైర్లు మార్చాలి, కొత్త ఫీడర్లు/ లైన్లు మార్చాలి, లూజ్ కనెక్షన్లు సరిచేయాలి, లోడ్ మేనేజ్మెంట్, వోల్టేజ్ రెగ్యులేటర్లు లేదా కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయాలి ఇందతా జరిగే పనేనా బోనకల్ మండల విద్యుత్ అధికారులతో మరి. ముష్టికుంట్లలో లో వోల్టేజి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఈ సమస్య తీవ్రత విద్యుత్ అధికారులు తెలిసనప్పటికీ.. రానున్నది అంతా సోలార్ మయం అనే భావనతో విద్యుత్ మరమ్మతులు చేయడం లేదనేది అందిరికీ తెలిసిన బహిర్గత విషయం. దీంతోపాటు చెట్ల కొమ్మలను తొలగించకపోవడం కూడా ఉందనీ ప్రజలు పేర్కొన్నారు. గాలి దుమ్ము వస్తే ఈ చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందనీ, ప్రవేట్ సిబ్బందిని నియమించుకున్నామని ఏ విద్యుత్ సమస్య అయినా తక్షణమే పరిష్కరించబడుతుందని అన్న ఏ ఈ మాటలు నీటి మూటలే అభివర్ణించారు గ్రామ విద్యుత్ వినియోగదారులు. ఇప్పటికైనా సోలార్ వస్తుంది.. విద్యుత్ సమస్యలు తీరుతాయి అనే భావన పక్కన పెట్టి ప్రస్తుత ఎండలకు ప్రజలకు సరైన నాణ్యమైన విద్యుత్ అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతాం

**- -- పీహెచ్సీని సందర్శించిన హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్**

**- -- ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను పెంచాలి....**

కారేపల్లి, మే 28(విజన్ ఆంధ్ర) కారేపల్లి మండలం ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ గిరిజనులను దృష్టిలో పెట్టుకొని మందులను సరిపడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, తక్కువ స్థాయిలో ఉన్న మందులకు ముందుగానే ఆర్డర్ చేసుకుంటే ఇబ్బందులు తలెత్తవని హెల్త్ డైరెక్టర్ ఆఫ్ తెలంగాణ ఆఫీసర్ రవీందర్ నాయక్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను పరిశీలించి ఆరోగ్య కేంద్రంలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పర్యావరణం పెంచడం ద్వారా రోగుల ఆరోగ్యం కొంతవరకు మెరుగుపడుతుందని అన్నారు. మీడియా సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. ఏజెన్సీ ప్రాంతంలో మందులు అందుబాటులో ఉండాలని,ప్రధమంగా 41 గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కావడంతో రాత్రి సమయాల్లో డాక్టర్ అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రాత్రి వేళలో వైద్యుడిని అందుబాటులో ఉంచాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చాలని,మండలంలో ప్రైవేట్ మెడికల్ షాప్ లో దందా విచ్చలవిడిగా తయారైందని వీటిపై చర్యలు తీసుకోవాలని మీడియా ప్రతినిధులు పలు అంశాలను ఆయనకు వివరించారు. వీటిపై



స్పందించిన రవీందర్ నాయక్ పైన సూచించిన అంశాలపై జిల్లా అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా చర్యలు చేపడతామని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పై ఇప్పటికే కొన్ని అంశాలను తాము చర్చించినట్లు త్వరలోనే దానిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఎంహెచ్వో రామారావు, అడిషనల్ డిఎంహెచ్వో చందు నాయక్,డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుమాధవ్ ప్రదీప్ మండల వైద్యాధికారి భూక్య సురేష్ తదితరులు ఉన్నారు.

# ఢిల్లీ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ దళిత విభాగానికి చారిత్రాత్మక గుర్తింపు..!

**- రాహుల్ గాంధీ సమక్షంలో నియామక పత్రాల పంపిణీ**

**- కవంపల్లి సత్యనారాయణకు ఏఐసీసీ పూర్తి మద్దతు**

ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఢిల్లీలో దళిత విభాగ నాయకులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్ ఆర్ మోహన్ తెలిపారు.

తెలంగాణకు చెందిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ స్థాయి దళిత విభాగ నాయకులకు జాతీయ దళిత విభాగం అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రాహుల్ గాంధీ సమక్షంలో నిర్వహించడం రాష్ట్ర దళిత విభాగ నాయకుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు.

దళిత నాయకత్వానికి గౌరవం, గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. రాష్ట్రంలో దళిత విభాగ



బలోపేతానికి కవంపల్లి సత్యనారాయణ చేపడుతున్న కార్యక్రమాలకు ఏఐసీసీ పూర్తి మద్దతు ఉంటుందని రాజేంద్రప్రసాద్ గౌతమ్ స్పష్టం చేసినట్లు వెల్లడించారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై అవసరమైతే సస్పెన్షన్ చర్యలు కూడా ఉంటాయని పేర్కొన్నట్లు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్ ఆర్ మోహన్ వెల్లడించారు.

# ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటిద్దాం

బూర్గంపాడు మండల ప్రతిదీ మే 27 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు పోలీస్ వారి హెచ్చరిక
ఎస్ఐ మేడ ప్రసాద్ ఎండ దెబ్బ తగలకుండా
జాగ్రత్తలు పాటిద్దాం – ఆరోగ్యంగా ఉందాము.

ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది,ఎండ దెబ్బ (హట్ స్ట్రోక్) ప్రాణాపాయం కలిగించవచ్చు.

ఈ జాగ్రత్తలు పాటించి, మీరు మరియు మీ కుటుంబాన్ని రక్షించుకోండి.

ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,
తగినంత నీరు తాగండి
రోజంతా తరచుగా ఓ ఆర్ ఎస్, జ్యూస్ , మజ్జిగ, కొబ్బరి నీరు తాగండి.

తేలికపాటి, లైట్ కలర్ బట్టలు ధరించండి,పత్తి బట్టలు ధరించడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. ఎండ ఎక్కువగా ఉండే సమయం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లేకండి. తేలికపాటి ఆహారం తీసుకోండి,
వేపుడు, మసాలా ఆహారం తగ్గించి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. తల, ముఖాన్ని కప్పుకోండి,టోపి, గొడుగు లేదా గులాబీ రంగు బట్టలు ఉపయోగించండి,చెట్ల నీడలో విశ్రాంతి తీసుకోండి,శారీరక శ్రమ, వ్యాయామం చేయడం తగ్గించండి.

ఎండదెబ్బ లక్షణాలు గమనించండి తలనొప్పి,చెమట పట్టడం మానేయడం,తల తిరగడం , వాంతులు,అలసట, శరీర ఉష్ణోగ్రత పెరగడం,ఈ లక్షణాలు కనిపిస్తే.

వెంటనే చల్లట్టి ప్రదేశంలో విశ్రాంతి తీసుకోండి, నీరు/ా=ా ఇవ్వండి.
పరిస్థితి తీవ్రంగా ఉంటే, వెంటనే వైద్య సహాయం పొందండి.

అత్యవసర సహాయం కోసం 100 కు డయల్ చేయండి.

మీ ఆరోగ్యం – మీ బాధ్యత । జాగ్రత్త పడండి – ఆరోగ్యంగా ఉండండి.

అలాగే ప్రస్తుతం రైతులు పంట కోత అనంతరం మిగిలిన పంట అవశేషాలను తొలగించేందుకు చేన్లలో మంటలు పెడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. ఈ విధంగా మంటలు పెట్టడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి మరియు రైతులకే తీవ్ర నష్టాలు కలుగుతున్నాయి.

పంట అవశేషాలకు మంటలు పెట్టడం వలన భూమిలోని సారవంతమైన సూక్ష్మజీవులు నశించి, నేల సారత్వం తగ్గిపోతుంది. అదేవిధంగా గాలిలో పొగ మరియు హానికర వాయువులు వ్యాపించి వాయు కాలుష్యం పెరుగుతుంది. దీనివల్ల శ్వాసకోశ సమస్యలు, కంటి సమస్యలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

అలాగే చేన్లలో పెట్టిన మంటలు అదుపుతప్పి సమీపంలోని పంట పొలాలు, గడ్డి మోపులు, విద్యుత్ తీగలు, చెట్లు మరియు ఇళ్లకు వ్యాపించి

# రోడ్డెక్కిన రైతన్నలు..

## - తడిసిన ధాన్యాన్ని కొనాలని డిమాండ్..

కుకునూరుపల్లి, మే 27,విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ బుధవారం రైతులు రాజీవ్ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. రానున్న వర్షా కాలం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలనీ డిమాండ్ చేశారు. వర్షానికి తడిసిన ధాన్యం సంచులతో రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా రైతులు రోడ్డుపైకి రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ సకాలంలో పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని, గన్ని బ్యాగుల సేకరణ, వడ్లు నింపేందుకు లారీలను ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైన రేవంత్ సర్కారు మేల్కొని, నిల్వ ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. రైతుల ధర్నాతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న కుకునూరుపల్లి పోలీసులు రైతులను సముదాయించి, నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు.

# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుంది -ఎమ్మెల్యే బొజ్జు పటేల్



జన్నారం, మే 27, (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలో ఈరోజు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విస్తృతంగా పర్యటించారు. గాలి వాన బీభత్సం వల్ల నిన్న జన్నారంలో తీవ్ర నష్టం జరిగిందనీ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు జన్నారంలో మార్కెట్ యార్డ్ పరిధిలో తడిసిన వడ్లు, మొక్కజొన్న సెంటర్లలో సందర్శించి రైతులతో మాట్లాడారు, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని రైతులకు సూచించారు. రైతులు కోరిన విధంగానే గిట్టుబాటు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. అవసరమైన రవాణా సౌకర్యం కల్పిస్తాం అని పై అధికారులతో ట్రాన్స్ పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గాలి బీభత్సానికి ఇంటి పై కప్పులు తొలగిపోయి నష్టపోయిన ఇండ్లను సందర్శించి ఇంటి వారిని పరామర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు, నిత్యావసర వస్తువుల కొరకు ఎమ్మెల్యే బొజ్జు ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఎస్కే ఫంక్షన్ హాల్ సందర్శించి యజమాని నీ పరామర్శించారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తాం

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్**

**- రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం**

పెద్ద శంకరంపేట్: మే 27: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలం నిన్న కురిసిన వర్షాల నేపథ్యంలో వీరోజీపల్లి, జూకల్, బూరుగుపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో క్రాంతి కుమార్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వర్షాలకు తడిసిన ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేదా నష్టం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండకుండా రవాణా వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ మండల ప్రాంతంలో జైత్రం నాయక్ తండా గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**- 47 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు స్వాధీనం**

**- 60 లీటర్ల గుడుంబా, 4 దేశిదారూ, 64 లిక్కర్ బాటిల్ స్వాధీనం**

**- ఆసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు**

**- పజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ**

**- 50 మంది సిబ్బందితో ఉదయం 6 గంటల నుండి 10 వరకు తనిఖీలు.**

**- ఉట్నూర్ఏఎస్పీ సాయి రూత్విక్ ఐపీఎస్**

ఉట్నూర్, మే 27, (విజన్ ఆంధ్ర) : ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఉట్నూర్ ఏఎస్పీ సాయి రూత్విక్ ఐపీఎస్ తెలిపారు. ఉట్నూర్ మండలంలో జైత్రం నాయక్ తండా గ్రామం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు 50 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 47 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తనిఖీలలో 60 లీటర్ల గుడుంబా, 4 దేశీదారు, 64 లిక్కర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఉట్నూర్ ఏఎస్పీ గారు ప్రజలతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా సత్ప్రవర్తనతో ఉండాలని అన్నారు. దొంగతనాలు చేసేవారి, నేరాలు చేసే వారి సమాచారం పోలీసులకు అందజేయాలని కాలనీకి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. వాహనాలను వితౌట్ నంబర్ ప్లేట్ నడపడం, లైసెన్సు లేకుండా నడపడం చట్టరీత్య నేరంగా పరిగణించబడుతుందని అలాంటి చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉట్నూర్ సీఐ మాడవి ప్రసాద్, నార్నూర్ సీఐ అంజమ్మ, ఉట్నూర్ ఎస్ఐ విజయ్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, నేరడి గొండ ఎస్ఐ శ్రీకాంత్, నార్నూర్ ఎస్ఐ శ్రీసాయి, ఏఎస్సై లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వినియోగంతో కలిగే అనారోగ్య సమస్య లపై అవగాహన

జన్నారం, మే 27 (విజన్ ఆంధ్ర) : పొగాకు విని యోగంతో కలిగే అనారోగ్య సమస్యలపై వైద్య సి బ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్ర పంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారంరోజున జన్నారం మండలంలో ని తపలాపూర్ గ్రామంలో పొగాకు ఉత్పత్తులైన గుట్కా, సిగరెట్ ,కైని, బీడీ, ఏ రూపంలో తీసుకున్న నోటి క్యాన్సర్ ,ఊపిరితిత్తుల క్యాన్సర్, టిబి మొ దలగు వ్యాధులకు గురౌతారని ప్రజలకు అవగాహ న కల్పించి అలాంటి హానికరమైన పొగకును విని యోగించమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ, హెల్త్ అసిస్టెం ట్ కమలాకర్, మాధవి గ్రామసర్పంచ్ కవిత రాజ న్న, ఉపసర్పంచ్ మామిడి రాజన్న, పంచాయతీ కా ర్యదర్శి రమేష్ ఆశా కార్యకర్తలు లలిత ,విజయ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే నాలక్ష్యం

**- నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘన్‌పూర్, మే 27, (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే నాలక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యే నాటికి వైద్య పరికరాలు, మెడికల్, పారా మెడికల్ సిబ్బంది పూర్తి స్థాయిలో ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 45.50కోట్ల వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు, రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయాల సముదాయం నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో 6.10కోట్లతో డిగ్రీ కళాశాల, జఫర్ గడ్ మండలం కొనాయిచలం వద్ద 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 31కి వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, జూన్ 2027 వరకు యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్, డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని స్పష్టం చేశారు. ఈ విద్యా సంవత్సరంలోనే డిగ్రీ కళాశాలలో 35లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాముసూర్ గ్రామ బంజరు మాటుకు కోటి 92లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవాదుల ప్యాకేజీ -6పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని వెల్లడించారు. వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి మిల్లులకు తరలిస్తామని తెలిపారు. తెలంగాణలో ధాన్యం కొనుగోలులో బీజేపీ నాయకులకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు డ్రామాలు పక్కన పెట్టి వెంటనే ధాన్యం కొనుగోలుకు కేంద్రాన్ని ఒప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో ఘనంగా హోలీ వేడుకలు

మర్పల్లి, మార్చి 4 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని 9వ వార్డులో హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం హోలీ పండుగను పురస్కరించుకుని వార్డు ప్రజలందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకున్నారు. వార్డు మెంబర్ భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ భరత్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా, సోదరభావంతో జరుపుకునే పండుగ హోలీ అని పేర్కొన్నారు. వార్డులోని ప్రజలందరి జీవితాల్లో ఈ రంగుల పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పసుల మారుతి, గోపాల్ నాయక్ , పబ్బే వసంత్, బబ్లు, పవన్, బక్క శ్రీను, నీలి శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, తదితరులు హోలీ పండుగను ఆహ్లాద వాతావరణంలో జరుపుకున్నారు.

## జేఏసీ అధ్వర్యంలో తెలంగాణ గాన కోకిల

## బెల్లి లలితక్క 27వ వర్ధంతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో మలి దశ తెలంగాణ ఉద్యమ అమరురాలు, తెలంగాణ జనసభ అనుబంధసంఘం అయిన తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో కన్వీనర్, తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 27వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గజేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో కన్వీనర్ గాబెల్లి లలితక్క పనిచేసి చంద్రబాబు ప్రభుత్వంలో 17ముక్కలుగా నరకబడిందన్నారు.లలితక్క అమరత్వంతో తెలంగాణ ఉద్యమం బలపడిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ బెల్లి లలితక్క గొల్ల కుర్మ డోల్ దెబ్బ రాష్ట్ర బాధ్యులు గా ఉంటూ తెలంగాణ లోని అన్ని గ్రామాల్లో పర్యటన చేసి తమ హక్కులు కాపాడుకోవాలని గుర్తు చేస్తూ ఐక్యతగా ఉండాలని గుర్తుచేశారు. అదేవిధంగా గుట్కా, సారా కు వ్యతిరేకంగా సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. వ్యభిచారంకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గజేఏసీ కో కన్వీనర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క పాత్ర అమోఘం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ గురించి చర్చించి, కొన్ని తీర్మాణాలు చేసారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి జేఏసీ చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, కౌన్సిలర్ గాదెపాక రవీందర్ వంగ వెంకట్రామిరెడ్డి, గడిపె మల్లేశ్,పందిళ్ల శంకర్, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బండి పుష్పరాజగోపాల్ రావు ,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, వొసకుల సుధాకర్, ఏనుగు మల్లారెడ్డి, అబ్బరబోయిన రవీందర్, ఎదులాపురం తిరుపతి, రాంచంద్రం, సుద్దాల చంద్రయ్య, ఆకుల వెంకట్, మల్లికార్జునరెడ్డి ,కన్నోజు రామకృష్ణ, శేషు, రవీందర్ గౌడ్,భాస్కర్ నాయక్,ఏడబోయిన తిరుపతి రెడ్డి, మండల జంపన్న, మండల సురేందర్, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, మురళి,తొండూరి ఎల్లయ్య,ప్రవీణ్, కుమారస్వామి,రావుల రమేష్,జగదీశ్వర్, కొంరెల్లి, పత్తేమ్ రమేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఈడీ పేరుతో చేసే వికృత చేష్టలను మానుకోవాలి

**- ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

భువనగిరి మే 27(విజన్ ఆంధ్ర) సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఇంటిపై ఈడి దాడులను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ,బిజెపి ఈడీ పేరుతో చేసే వికృతి చేష్టలను మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఇంటిపై ఈడి దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేయడం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెసు బిజెపి పార్టీలు కుమ్మక్కై మచ్చలేని దేశంలోనే ఆదర్శవంతమైన పాలనను అందించిన కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై ఈడి దాడులు చేయడం దుర్మార్గమని పినరయ్ విజయన్ మచ్చలేని నిరాడంబర కేరళకు పాలన అందించిన వ్యక్తిగా ఉన్న వ్యక్తిపై దుర్మార్గంగా ఈడి దాడి చేయడం సిగ్గుచేటు, విజయన్ ఎన్నికల్లో అఫిడవిల్లో తనకున్న ఆస్తిల వివరాలను పూర్తిగా సమర్పించిన కానీ కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత బిజెపితో కలిసిపోయి విజయన్ పై ఈడి దాడి చేయడం దారుణమని వారన్నారు. ఇకనైనా బిజెపి కాంగ్రెస్ వికృత చేష్టలను మానుకోవాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు ,కల్లూరి మల్లేశం ,దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ ,బోలె గాని జయరాములు ,గడ్డం వెంకటేష్ ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు ,లావుడియా రాజు, అన్నంపట్ల కృష్ణ, సుందర్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువత ఫిట్‌గా ఉండాలి



**- క్రీడా కాంప్లెక్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**- గాజులరామారం జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన**

**- త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశం**

కుత్బుల్లాపూర్, మే 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదగాలంటే ప్రభుత్వం నిర్మిస్తున్న క్రీడా వేదికలను యువత సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. బుధవారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలనే ఉద్దేశంతో ఆధునిక సౌకర్యాలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. క్రీడా సముదాయంలో బ్యాడ్మింటన్ కోర్టులు, రన్నింగ్ ట్రాక్, ఫుట్‌బాల్ మైదానం, యోగా సెంటర్‌తో పాటు ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకునేలా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల నిర్వహణకు అనువుగా క్రీడా సముదాయాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులు, స్థానిక కాలనీల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటరాములు, డీఈ అనురాగ్, ఏఈ కళ్యాణ్, యూబీడీ సర్కిల్ మేనేజర్ విజయరాణి, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలి

### స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మాజీ ఎంపీ బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆక్కు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ ఎంపీ బిఆర్ఎస్ నాయకులు అయిన బాల్క సుమన్ వారి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మిలిటెంట్ తరహాలో ఉద్యమాలు చేయాలని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని,సింగరేణి భవనాలను కాల్చివేయాలని రైల్వే పట్టాలను తొలగించాలని పిలుపునివ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థి నాయకుడిగా ఎంపీ ఎమ్మెల్యేగా పనిచేసిన రాజకీయ నాయకులు కార్యకర్తలకు ఇలాంటి సందేశాలు ఇవ్వడం ఏంటని దీనిపై వారి పార్టీ నాయకుడు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. వెంటనే ఆ పార్టీ నాయకునిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్క సుమన్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.బాల్క సుమన్ పై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ పూదరి వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి పున్నసది బోజు రాజు తదితరులు పాల్గొన్నారు.





## యువనేత వైభవ్ రెడ్డికి కమలనాథుల అభినందనలు

చేవెళ్ల, మే 27 (విజన్ ఆంధ్ర): యువతను పార్టీ సిద్ధాంతాల వైపు చైతన్యపరిచే నాయకత్వానికి గుర్తింపుగానే మల్గారి వైభవ్ రెడ్డికి రాష్ట్ర స్థాయి బాధ్యతలు లభించాయని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ మెంబర్ కేశపల్లి వెంకట్ రాంరెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చేవెళ్లకు చెందిన మల్గారి వైభవ్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా బుధవారం చేవెళ్ల మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించే దిశగా వైభవ్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతంలో యువమోర్చా పాత్ర కీలకమని, వైభవ్ రెడ్డి మరింత సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్ల కృష్ణ యాదవ్, తిరుపతిరెడ్డి, కాసుల నాగరాజు గౌడ్, ధనుష్ రెడ్డి, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాల్లో ఫామాయిల్ తోట దగ్ధం.. సుమారు 10 లక్షల పంట నష్టం...

భూపాలపల్లి జిల్లా రేగొండ మే 27( విజన్ ఆంధ్ర ): రేగొండమండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కట్ల మధుసూదన్ రెడ్డి (చిన్ని) 8 ఎకరాల ఫామాయిల్ తోట అగ్నికి ఆహుతి అయింది... అజ్ఞాత వ్యక్తి మొక్కజొన్న పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో ఫామెయిల్ తోట ప్రమాదవ శాతు అంటుకుని అగ్నికి ఆహుతి అయింది. .సంవత్సరం నర క్రింద ఫామెయిల్ తోటని 8 ఎకరాల్లో నాటానని... చెట్లు ఏనుకుని పంట చేతికి వచ్చే సమయానికి ఇలా జరగడం బాధాకరమని రైతు మధుసూదన్ రెడ్డి వాపోయారు...సుమారు 2 లక్షల డ్రిప్ పైపులు, 10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.



# మంజీరా నది నుంచి అక్రమ ఇసుక తవ్వకాలు

- ప్రతి గ్రామంలో ఇసుక కుప్పలు
- అధికారుల మౌనం..

పెరుగుతున్న అక్రమ రవాణా

చౌటకూర్ మే 27 ( విజన్ ఆంధ్ర ):- మంజీరా నది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక దందా రోజురోజుకు విస్తరిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని శివంపేట, వెండికోల్, కోర్పోలు, సరాపల్లి, చౌటకూరు గ్రామాల సమీపంలోని నదీ తీరాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన ఇసుక మేటలను లక్ష్యంగా చేసుకుని అక్రమార్కులు రాత్రింబవళ్లు ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో నది నుంచి ఇసుకను ఒడ్డుకు తరలించి భారీగా నిల్వలు ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అనంతరం డంపర్లు, టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లు సమాచారం. ఒక్కో ట్రాక్టర్ రోజుకు 5 నుంచి 10 ట్రిప్పుల వరకు ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ట్రాక్టర్ లోడ్‌ను రూ. 7 వేల నుంచి రూ. 10 వేల వరకు, డంపర్ లోడ్‌ను రూ. 20 వేల నుంచి రూ. 30 వేల వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇసుక రవాణా కోసం కూలీలను ఆటోలలో తీసుకువచ్చి పనులు చేయిస్తున్నారని, ఒక్క ట్రాక్టర్‌కు ఇసుక లోడ్ చేస్తే కూలీలకు రూ. 1,000 నుంచి రూ. 1,500 వరకు చెల్లిస్తున్నట్లు తెలిసింది. మండల కేంద్రానికి సమీపంలోనే ఈ అక్రమ దందా బహిరంగంగా సాగుతున్నప్పటికీ రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సరాపల్లి గ్రామ సమీపంలోని 161వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై

రాంగ్‌రూట్‌లో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో ఇటీవల ఓ యువకుడు మృతి చెందిన ఘటనను వారు గుర్తు చేస్తున్నారు. అయినప్పటికీ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అక్రమార్కులకు వెల్లడిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో ప్రజల్లో అధికార యంత్రాంగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిత్యం కొనసాగుతున్న ఈ ఇసుక దందాకు వెంటనే అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ నామాల కిష్టయ్య మాట్లాడుతూ, మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ పట్టుబడితే వాహనాలను స్వాధీనం చేసుకుని కోర్టులో డిపాజిట్ చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లేదా అభివృద్ధి పనుల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేసినా ఉపేక్షించబోమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్ బజార్ల ద్వారానే ఇసుక కొనుగోలు చేయాలని సూచించారు.

# కోమటి చెరువుకు నీటి ప్రవాహానికి అడ్డంకి

- రైతు అక్రమంగా మట్టి కట్ట వేయడంతో గ్రామస్తుల్లో ఆందోళన
- ఫిర్యాదులు చేసినా స్పందించని ఇరిగేషన్ అధికారులు.. సర్పంచ్ ఆవేదన

చౌటకూర్ మే 27 (విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో ఉన్న కోమటి చెరువుకు వెళ్లే నీటి ప్రవాహ మార్గాన్ని ఓ రైతు అక్రమంగా అడ్డుకోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి పైభాగం నుంచి వచ్చే నీరు చేరకుండా రైతు తన సొంత పొలానికి ఆనుకుని పెద్ద ఎత్తున మట్టి కట్ట వేయడంతో చెరువుకు నీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

గ్రామస్తుల వివరాల ప్రకారం, చెరువుకు వెళ్లే కాలువ మార్గంలో చెరువులోని నల్ల మట్టిని తీసుకొని సుమారు ఆరు అడుగుల ఎత్తు, ఒక మీటరు వెడల్పుతో అడ్డంగా మట్టి కట్ట నిర్మించినట్లు తెలిపారు. దీనివల్ల వర్షపు నీరు చెరువులోకి చేరకుండా పూర్తిగా అడ్డంకి ఏర్పడిందని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో చెరువు నీటి నిల్వలు దెబ్బతిని, సాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు రైతులు పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు ఫోన్లు లిఫ్ట్ చేయకపోవడం, సైలెంట్‌లో పెట్టడం వంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామ సమస్యపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని వారు పేర్కొన్నారు. చెరువుకు నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న మట్టి కట్టను వెంటనే తొలగించి, చెరువులోకి నీరు సాఫీగా చేరేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాధ్యులపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

# పంట అవశేషాలు కాల్చొద్దు

## రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

బెల్లంపల్లి మే 27 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం మల్లేపల్లి గ్రామంలో రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరి, పత్తి తదితర పంటల కోత అనంతరం మిగిలే అవశేషాలను పొలాల్లో కాల్చడం వల్ల పర్యావరణం, భూమి సారవంతత, మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరిగి శ్వాసకోశ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నవారిపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. అలాగే నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, వానపాములు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని



తెలిపారు.

నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి ముఖ్య పోషకాలు నష్టపోవడంతో రైతులు భవిష్యత్తులో అధిక ఎరువులు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడి సాగు ఖర్చు పెరుగుతుందని పేర్కొన్నారు. పొలాల్లో మంటలు వేయడం వల్ల సమీపంలోని చెట్లు, విద్యుత్ స్తంభాలు, పశువుల మేత గడ్డి తదితరాలకు అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.

ప్రభుత్వం జారీ చేసిన GO Ms. No.27, తేదీ 10-07-2017 ప్రకారం పంట అవశేషాలను కాల్చడం నిషేధించబడిందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సాధారణ స్థాయిలో రూ. 5 వేల వరకు, భారీ స్థాయిలో రూ. 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. రైతులు పంట అవశేషాలను నేలలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించడం, రోటావేటర్, మల్చర్, కాటన్ ష్రెడ్డర్ వంటి యంత్రాలను ఉపయోగించడం, పశువుల మేతగా లేదా కంపోస్ట్ తయారీలో వినియోగించడం వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. నాగదీప్తి, రైతులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికే దెబ్బతిన్న సుల్తాన్‌పూర్ – బొమ్మారెడ్డిగూడెం రహదారి

– బొమ్మారెడ్డిగూడెం రహదారి




చౌటకూర్ మే 27 ( విజన్ ఆంధ్ర ):- మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ నుంచి బొమ్మారెడ్డిగూడెం వెళ్లే రహదారి దారుణ స్థితికి చేరుకుంది. చిన్నపాటి వర్షానికే రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బద్రిగూడెం, శేరిరాంరెడ్డిగూడెం, ఉప్పరగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు ఈ రహదారిపై నిత్యం ప్రయాణాలు చేస్తుండగా, రాత్రి వేళల్లో రోడ్డుపై ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డంతా గుంతలు ఏర్పడటంతో వాహనాలు అదుపుతప్పే పరిస్థితి నెలకొంది. నిన్న రాత్రి కురిసిన వర్షానికి రోడ్డుపై వేసిన మొరం కొట్టుకుపోవడంతో గుంతలు మరింత పెరిగాయి. దీంతో ఓ ద్విచక్ర వాహనం స్కిడ్ అయి నలుగురు వ్యక్తులు రోడ్డుపై పడిపోయారు. వారికి స్వల్ప గాయాలు కావడంతో సంగారెడ్డి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని మరమ్మతులు చేయడంతో పాటు శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## పంట అవశేషాలు కాల్చొద్దు- రైతులకు ఎంపీవో సుష్మ సూచన

బెల్లంపల్లి మే 27 విజన్ ఆంధ్ర : వరి, మొక్కజొన్న, పత్తి పంటల కోత అనంతరం మిగిలే అవశేషాలను బహిరంగంగా కాల్చకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి సుష్మ రైతులకు సూచించారు. తాండూర్ మండలంలోని అచ్చలాపూర్, తాండూర్ గ్రామాల్లో నిర్వహించిన వరి పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడంతో పాటు భూసారం తగ్గిపోతుందని తెలిపారు. అవశేషాలను భూమిలోనే కలియదున్నితే అవి సేంద్రియ ఎరువుగా మారి నేలకు పోషకాలు అందిస్తాయని చెప్పారు. దీని వల్ల నేలలో సేంద్రియ కర్బన శాతం పెరిగి భూసారం మెరుగుపడుతుందని వివరించారు. జీవో నెం.27, తేదీ 10-07-2017 ప్రకారం వరి పంట అవశేషాలను బహిరంగంగా కాల్చడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా



విధిస్తామని హెచ్చరించారు. రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను పాటించి పంట అవశేషాలను భూమిలో కలిపి భూసారాన్ని సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ధనలక్ష్మి, వెంకటేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పిడుగు పడి మృతిచెందిన తిప్పారపు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..

భూపాలపల్లి జిల్లా, రేగొండ మే 27,( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన తిప్పారపు నాగరాజు అనే వ్యవసాయ కూలీ మంగళవారం పనుల నిమిత్తం పొలం దగ్గరికి వెళ్లి పనిచేస్తుండగా పిడుగు పడి ప్రమాదవశాత్తుమృతి చెందాడు.

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం లింగాలలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమని నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరాల. తిరుపతి మాజీ,నూతన సర్పంచులు నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు కుమార్తె కలదు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ సర్కిల్ బూత్ కమిటి సమావేశాన్ని జయప్రదం చేయాలి

**పార్టీ శ్రేణులకు మంద సంజీవరెడ్డి పిలుపు**

బోడుప్పల్,మే 27(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా 28 తేదీ గురువారం ఉదయం చెంగిచర్ల చౌరస్తాలోని తులిప్ గ్రాండ్ హోటల్లో నిర్వహించనున్న బూత్ కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మందసంజీవరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్, చెంగిచర్ల, మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లకు చెందిన పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్న కార్యక్రమంలో సర్ ఓటర్ల పరిశీలన, పార్టీ సభ్యత్వాలు, బూత్ లెవల్ కమిటీ ఎంపిక వంటి అంశాలపై దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేసేందుకు బోడుప్పల్ 11వ డివిజన్ కు మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కొత్త చక్రపాణిగౌడ్. జడిగె రమేశ్ యాదవ్, బందారం శ్రీధర్ గౌడ్. రవికుమార్,చెంగిచెర్ల 12వ డివిజన్ కు కొత్త రవిగౌడ్, మీసాల కృష్ణ, ఏనుగు ప్రతాప్ రెడ్డి, కాటం రాజిరెడ్డి,బింగి శ్రీకాంత్ యాదవ్ లు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మేడ్చల్ నియోజక వర్గ బూత్ కమిటీల ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మ హేందర్ రెడ్డిలు హాజరవుతారన్నారు. ఈ సమావేశాన్ని దిగ్విజయం చేసేందుకు ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని మంద సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కాటపల్లి రామచంద్రారెడ్డి, దేటి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం.. కన్నీటి పర్యంతమైన రైతన్న.....

**- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోగా రైతుల ఆవేదన**

**- ఈదురు గాలుల వర్షం బీభత్సం..**

**- కొనుగోళ్లలో ఆలస్యం, తూకం వేసిన బస్తాల తరలింపులో నిర్లక్ష్యం వల్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలు పేరుకు పోయాయి**

**- తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్**

నంగునూరు మండలం మే 27 విజన్ ఆంధ్ర : మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోళ్లలో ఆలస్యం, తూకం వేసిన బస్తాల తరలింపులో నిర్లక్ష్యం వల్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలు పేరుకు పోయాయి. బస్తాలను రోజుల తరబడి కేంద్రాలలో వదిలేయడంతో చాలా చోట్ల బస్తాలు చెదలు పడుతోంది. దీనికి తోడు మంగళవారం కురిసిన వర్షానికి కేంద్రాల్లోని ధాన్యం తడిసి పోయింది.



రాజగోపాలపేట బండపై ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సిద్దన్నపేటలోని నంగునూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్లు, మొక్కజొన్నల రాశులతో సందు లేకుండా ఉంది. రాత్రి కురిసిన వర్షానికి నీళ్ళు రాశుల మధ్య నిలిచి తొలగించడానికి వీలు లేకుండా మారింది. దీంతో వడ్ల కుప్పలు, మొక్కజొన్నల కుప్పల కిందికి నీరు చేరింది. నంగునూరులో తోకల బండపై ధ్యానం వానకు కొట్టుకు పోయింది. గట్లమల్యాల, తిమ్మాయిపల్లి, అంక్షాపూర్ తదితర గ్రామాలలో గ్రామాలలో ధాన్యం పూర్తిగా తడిచి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తాలలో నింపి ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. మామిడి తోటల్లో మామిడి కాయలు రాలి పోయాయి. వర్షంతో కూడిన ఈదురు గాలులకు అంక్షాపూర్ గ్రామానికి చెందిన నమిలే రాజిరెడ్డికి చెందిన ఇంటి రేకులు పూర్తిగా లేచిపోయాయి. తిమ్మాయపల్లిలో మోత్కు కరుణాకర్ అనే రైతుకు చెందిన పశువుల పాక కూలిపోయింది. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, వర్షానికి కొట్టుకు పోయిన ధాన్యానికి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచి పోయి పలు గ్రామాలు చీకటిలో మగ్గాయి. రాంపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వ్యవసాయ క్షేత్రాల వద్ద నాలుగు చోట్ల 12 కేవీ విద్యుత్ వైర్లు తెగి పోయాయి. కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయకుండా విద్యుత్ లైన్ మెన్ దుబ్బుడు సంపత్ రెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ పడిగే శ్రీనివాస్, విద్యుత్ హెల్పర్ ఆరుట్ల శ్రీనివాస రెడ్డి లు రాత్రి చిమ్మ చీకట్లో వ్యవసాయ క్షేత్రాలు తిరిగి తెగిన తీగలను గుర్తించారు. రాత్రి మూడు గంటల సమయంలో తీగలను అతికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

# రైతుల గోస పట్టదా

- పండించిన దాన్యాన్ని ప్రభుత్వం కొనేదెప్పుడు.
- అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి
- బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

పరిగి, మే 27( విజన్ ఆంధ్ర ): అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందని రైతులు కండ్లల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని, రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా అంటూ బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గత రాత్రి పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన అకాల భారీ వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఇకనైనా రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే, అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని బయటకు చెబుతున్న పరిగిలో ఇప్పటివరకు కేవలం 10 శాతం మాత్రమే కొనుగోలు చేశారని కొనుగోలు సెంటర్లు కేవలం ప్రారంభోత్సవాలకు మాత్రమే పరిమితం అయ్యాయని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని అధికారులను కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తడిచిన ధాన్యంతో సహా పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, సర్పంచులు మాణిక్యం, రామచంద్రయ్య, కౌన్సిలర్లు జాక్ రవికుమార్, తాహెర్ అలీ, ఆనెం ఆంజనేయులు, నరేష్ యాదవ్, నాయకులు జంగయ్య, సేవియా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు...



బోధన్, మే 27(విజన్ ఆంధ్ర) : నేడు గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకొని ముస్లిం మైనారిటీలు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రార్థనల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది తగిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వి ఏ ఓ ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వంపై పోరాటం ఆగదు

--సిఐటియు జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్.

--11వ రోజుకు చేరిన వి ఏ ఓ ల సమ్మె



తాండూరు, మే 27 (విజన్ ఆంధ్ర)వి ఏ ఓల సమస్య పరిష్కారం అయ్యేవరకు ప్రభుత్వం పై పోరాటం చేస్తామని సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని వి ఏ ఓ లు నిర్వహిస్తున్న సమ్మెకు వికారాబాద్ జిల్లా సిఐటియు కార్యదర్శి కె శ్రీనివాస్ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఐకెపి వి ఏవోలు లకు 20000 వేతనం ఇస్తామని,అర్హులైన వారికి సీసీ లుగా పదోన్నతులు కల్పిస్తామని, అదనపు పని భారాలు తగ్గిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.కానీ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయక పోగ,జాబ్ చార్ట్ లో లేని పనులు చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె 11 వ రోజు చేరిన ప్రభుత్వం ఏమి వినబడనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.

తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం(సిఐటియు అనుబంధం)ప్రభుత్వం తమ యూనియన్ నాయకత్వంలో చేసిన దశల వారి పోరాటాల ఫలితంగా అనేక హామీలు ఇచ్చిందని అన్నారు.ఇప్పటికే 78 రకాల పనులు, 14 రకాల యాప్ లతో వెట్టి చాకిరీ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ రెండు లోపు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే దీర్ఘకాల ఉద్యమానికి సిద్ధమవుతామని, చెప్పిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం విడ్డూరంగా ఉన్నదని, వెంటనే సమస్య పరిష్కారం చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల అధ్యక్షులు ఈ నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కాలే యాదయ్య

## – చేవెళ్ళ లో ఇందిరమ్మ చీరల పంపిణీ



చేవెళ్ల, మే 27 (విజన్ ఆంధ్ర): ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిళలకు చీరలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం సీఎం నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమతవెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, నర్సింలు, మద్దెల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, పిఎసిఎస్ చైర్మన్ లు గోనె ప్రతాప్ రెడ్డి, దేవర వెంకటరెడ్డి, నాయకులు బండారి ఆగిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవ్ రెడ్డికి ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఘన సత్కారం

చేవెళ్ల, మే 27 (విజన్ ఆంధ్ర): యువతకు ప్రోత్సాహం అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న డా. మల్గారి వైభవ్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో మరింత గుర్తింపు పొందడం ఆనందకరమని చేవెళ్ల మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు కిషన్ కోఫ్లీ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన వైభవ్ రెడ్డిని బుధవారం సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ కోఫ్లీ మాట్లాడుతూ యువతలో సేవాభావం పెంపొందించే నాయకత్వం వైభవ్ రెడ్డిదని కొనియాడారు. అనంతరం వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి అభినందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మరింత చేరువయ్యేలా పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్ వ్యవస్థాపక అధ్యక్షులు శివశంకర్, సభ్యులు బల్ రామ్, ఎం. వెంకటేష్, మసీయుద్దిన్ (చోటు), వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తోర్నాల గ్రామ చరిత్రలో కొత్త అధ్యాయం.. వెలుగులోకి తోరణ ద్వారం

నంగునూరు మండలం మే 27 విజన్ ఆంధ్ర : నంగునూరుకు చెందిన ఔత్సాహిక చరిత్రకారుడు కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని గ్రామం దోర్నాలలో తోరణ ద్వారాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. దోర్నాల అంటే పలుకుబడిలో మారిన సరళాదేశమైన 'తోరణాల' అని చెప్పారు. దోర్నాల(తోరణాల)కు ఆ పేరు రావడానికి కారణమైన 'దర్వాజ బండ' మీద ఒకప్పుడున్న తోరణద్వారమే అనే ఆధారాలను తన క్షేత్ర పరిశోధనలో గుర్తించినట్లు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. తోర్నాల గ్రామం బయట 'భోగం దాని ఉయ్యాల', లేదా 'దర్వాజ బండ' అని గ్రామ ప్రజలు పిలిచే పరుపుబండ ఉందన్నారు. ఈ బండ మీద ముక్కలై





పడివున్న ఒక దర్వాజ(ద్వార బంధం) ఆనవాళ్ళు కనిపిస్తున్నాయన్నారు. వీటిని పరిశీలిస్తే చాలా వెడల్పు, ఎత్తున్న రాతి దర్వాజ ఇక్కడ వుండేదని దానికి తోరణ ద్వారాలకు తామర మొగ్గల వంటి డ్రాప్స్ వంటివి విరిగిపడి ఉన్న రాతి దూలానికి కనిపిస్తున్నాయని చెప్పారు. తోరణ ద్వార బంధం ద్వార శాఖల(శేరెడు)కు కిందివైపు కలశాలు చెక్కి ఉన్నాయని తెలిపారు. అచ్చం ఇదేవిధంగా కొలనుపాక సోమేశ్వరాలయం ముందున్న వారసత్వ శాఖ మ్యూజియం తోరణద్వారానికి కూడా రెండు వైపుల కలశాలు చెక్కివున్నాయని అన్నారు. అలాగే మరొక తోరణ ద్వారానికి 'రాజ దర్వాజ' అని పేరు ఉందని అలానే తోర్నాలలో 'తోరణద్వారం' అనే ఈ దర్వాజ కూడా తిరిగి నిలబెట్టలేని విధంగా ముక్కలై పడివుందని చెప్పారు.

## కొండగట్టు అంజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

మల్యాల, మార్చి 04 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ ఈవో) రమాదేవి బుధవారం అధికారికంగా స్వీకరించారు. గత మూడు రోజుల క్రితమే ప్రభుత్వం ఆమెను వేములవాడ నుంచి కొండగట్టు ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నేడు ఆమె ఆలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం పలు కీలక సూచనలు చేశారు:

ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు, వీఐపీ భక్తులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపకుండా అందరికీ సమాన గౌరవం ఇచ్చి స్వామివారి దర్శనం కల్పించాలని అర్చకులను, అధికారులను ఆదేశించారు.

విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిజిటల్ సేవలు: భక్తుల సౌకర్యం కోసం త్వరలోనే ఆలయ ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని, భక్తులు సమర్పించే బంగారం, వెండి కానుకలకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈవో ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులతో నేరుగా మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్, ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.కడప జిల్లా గ్రామీణ విలేఖరులకు ఈ నెల 30,31 తేదీల్లో పునశ్చరణ తరగతులు.

**- వై.ఎస్.ఆర్.కడప జిల్లా 'జిల్లా పరిషత్ సమావేశ మందిరం' లో సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహణ.**

**- సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్**

– కడప, మే 27 (విజన్ ఆంధ్ర)సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్. కడప జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వై.ఎస్.ఆర్. కడప జిల్లా జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో ఈ తరగతులు ఈ నెల 30,31 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా పత్రికా కథనాల కు సంబంధించి వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తు న్నామని వెల్లడించారు.

వార్తా కథనాలు రాయడం లో "కృత్రిమ మేధ" (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) వంటి ఆధునిక పద్దతుల వినియోగాన్ని గురించి ఈ తరగతుల్లో వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశం పై సీనియర్ జర్నలిస్టు శ్రీ విజయకుమార్ కుర్రా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరంగా తెలియచేస్తారని ఆయన తెలిపారు. గ్రామీణ రిపోర్టింగ్ లో మెళుకువలు, విలేఖరుల నుంచి డెస్క్ ఏమి కోరుకుంటుంది అనే అంశాల పై, "క్రైమ్ రిపోర్టింగ్" పై మెళకువలు, "పత్రికా భాష" వంటి అంశాల పై రెండురోజుల పునశ్చరణ తరగతుల్లో గ్రామీణ విలేఖరులకు పూర్తి స్థాయి శిక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ లో పాల్గొన్న గ్రామీణ జర్నలిస్టులకు సి.ఆర్.మీడియా అకాడమీ తరపున "సర్టిఫికెట్లు" ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణలో పాల్గొన దలచిన గ్రామీణ విలేఖరులు తమ వివరాలు ఈ నెల 27 వ తేదీ లోపు దిగువ పేర్కొన్న "ఆన్ లైన్ లింక్ (గూగుల్ షీట్)" లో నమోదు చేసుకోవాలని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ సూచించారు.

## వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన హత్నూర తాసిల్దార్ పర్వీన్

షేక్. విజన్ ఆంధ్ర హత్నూర హత్నూర మండల పరిధిలోని కోడిపాక పల్వనూరు వడ్డేపల్లి గుండ్ల మాచునూర్ చింతలచెరువు గ్రామాలలో బుధవారం నాడు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆత్నూరతాసిల్దార్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేసి రైతులు ఎక్కువసేపు నిరక్షించకుండా చూడాలని అని తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తమ దృష్టికి తేవాలని హత్నూర తహశీల్దార్ సూచించారు

## ఉద్యోగం ఇప్పిస్తామంటూ యువకుడిని మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**- నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి రూ.20 వేల వసూళ్లు.**

**- ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారిపై అప్రమత్తంగా ఉండాలి.**

**- బోథ్ సిఐ డి గురుస్వామి**




బోథ్, మే 27,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మండలం పోచెర గ్రామానికి చెందిన అల్లాడి రాకేష్ అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బోథ్ పోలీస్ స్టేషన్ లో సీఐ డి గురు స్వామి తెలిపారు.

ఫిర్యాదు ప్రకారం, నిర్మల్ జిల్లాకు చెందిన నిందితుడు పాలంకర్ గంగాధర్ స్కూల్లో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి ఫోన్‌పే ద్వారా రూ.20,000/- వసూలు చేసినట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగం ఇవ్వకుండా ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి మోసం చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోథ్ సీఐ తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు. ఉద్యోగాలు ఊరికే రావని ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ ద్వారా నింపబడతాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి:సిపిఎం పార్టీ డిమాండ్

మధిర,మే27(విజన్ఆంధ్ర)అభివృద్ధి ముసుగులో మధిర మున్సిపాలిటీ లో ప్రభుత్వ ఖజానాకు అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గండి కొడుతున్నారని సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. బుధవారం బోడెపుడి భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై మధిర మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో అందిన కాడికి అవినీతి చేస్తున్నారు అందులో భాగంగాఅంబారుపేట గ్రామంలోని మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పేరుతో తక్కువ రేటు ఉన్న భూమిని ఒక కౌన్సిలర్ కోట్లు రూపాయలు పెంచి ప్రజాధనాన్ని దండుకోవాలని చూస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా చెరువుల నాక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు వ్యాపారం తెలిసి తెలియనట్లు వ్యవహారిస్తున్న అధికారులు,అదేవిధంగా మధిర స్మశాన వాటిక పేరుతో మట్టిని అమ్ముకుంటున్నారని,



మధిర పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి జరుగుతుందని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం పార్టీ నుండి డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మండల కార్యదర్శి మంద సైదులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ఆధ్వర్యంలో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బ్రౌచర్ విడుదల

**హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరాలని విద్యార్థులను మంత్రి పొన్నం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోడ్ ఎస్ యు సి ఈ కాలేజ్ కోడ్ పోస్టర్ ని బుధవారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ ఎంసెట్ రాసిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ తరుపున అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.గత విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించే గొప్ప అవకాశంగా శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేశారన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లు 22 ఉన్నాయని,శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోడ్ ఎస్ యు సి ఈ అన్నారు.ఎంసెట్ రాసిన విద్యార్థులు శాతహన యూనివర్సిటీ కాలేజీ ఆప్షన్ తీసుకోవాలని విద్యార్థులను కోరారు.కాలేజీ కి అడ్మిషన్ రావాలని ప్రైవేట్ కాలేజీ తో పోటీగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించామని,శాతాహవాన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ శాశ్వత భవనాలు ప్రారంభమయ్యాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మొదటి



సంవత్సరమే వేరువేరు హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించామని, రవాణా సౌకర్యం ఇబ్బందులు లేవన్నారు.బీటెక్ లో ఐదు కోర్సులకు సంబంధించి 60 సీట్ల చొప్పున 300 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోసం ప్రభుత్వం 36 ఎకరాల భూమి కేటాయించిందని,భవనాలు మరియు హాస్టల్ నిర్మాణానికి 44.12 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రత్యేక కంప్యూటర్ మరియు సంబంధిత ల్యాబులు వంటి సౌకర్యాలు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఉన్నాయన్నారు.హుస్నాబాద్ ఇంజనీరింగ్ కాలేజీ లో విద్యార్థులు చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ రిజిస్టార్ సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ జోగిపేట్ ప్రధాన రహదారిపై వరి దానినికొనుగోలు చేయాలని రైతుల ధర్నా రాస్తారోక

విజన్ ఆంధ్ర హత్నూర : మండల పరిధిలోని చీకుమద్దూర్ గ్రామ రైతులు బుధవారం నాడు గత నెల రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్ద పడి గాపులు కాస్తున్న వరి ధాన్యాన్నికొనుగోలు చేయకపోవడం తీవ్ర నష్టం ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ బడా బాబుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు తమ వరి కొనుగోలు కేంద్రాల వద్ద తమ ధాన్యాన్ని గత నెల రోజుల నుండి వేసి చూసిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడం చాలా బాధాకరమన్నారు ఇందుకు హత్నూర మండల కేంద్రమైన నర్సాపూర్ దౌల్తాబాద్ వెళ్లే రహదారిపై ధర్నా రస్తారోక నిర్వహించడం జరుగుతుందని రైతులు తెలిపారు ఈ ధర్నా వద్దకు హత్నూర డిప్యూటీ తాసిల్దార్ నరేందర్రావు ఎంపీడీవో శంకర్ రైతుల వద్దకు చేరుకొని మీ ధాన్యాన్ని సరి అయిన సమయంలో కొనే విధంగా చూస్తామని నచ్చజెప్పడంతో వారు ధర్నా రాస్తా రోక విరమింపజేశారు ఈ కార్యక్రమంలో హత్నూర మండల్ చీకుమద్దూర్ గ్రామ రైతులు చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు

## నెహ్రూ గారి ఆశయాలు చిరస్థాయిగా నిలుస్తాయి

మధిర,మే27(విజన్ఆంధ్ర)భారతదేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాత, భారతరత్న జవహర్లాల్ నెహ్రూ గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ఆ మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ నెహ్రూ గారు దేశ అభివృద్ధికి పునాది వేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, శాంతి సిద్ధాంతం, విజ్ఞాన సాంకేతిక రంగాల అభివృద్ధి, విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన గొప్ప దార్శనికుడు నెహ్రూ గారేనని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్తు కోసం ఆయన చూపిన మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పులిబండ్ల చిట్టిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేస్తున్నాం

- రైతులు ఆందోళనకు గురి కావద్దు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, మే 27 :( విజన్ ఆంధ్ర ) అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వంపరంగా కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని శ్రీ కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు.
కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సేకరిస్తున్న తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు.

రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం రాత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ధాన్యం సేకరణను వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం సేకరణ ప్రక్రియ ముగింపు దశకు చేరిందని అన్నారు. అయితే దిగుబడులు ఆలస్యంగా వచ్చిన చోట ధాన్యం సేకరణ కోసం ఇంకనూ సుమారు 120 వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అకాల వర్షం కురిసిన కారణంగా జిల్లాలో బషీరాబాద్, ఉప్పూర్ తదితర ప్రాంతాల్లో సుమారు 40 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం బస్తాలు తడిసినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం పంపడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాను కూడా స్వయంగా మిల్లులను సందర్శించి, ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియలను పరిశీలించాలని కలెక్టర్ వెల్లడించారు.

తడిసిన ధాన్యం విషయమై ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు మేరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు.
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందుగా తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## --మేడిప్లస్ మెడికల్ షాప్ ను ప్రారంభించిన -- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి మే 27 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో బత్తిని పద్మ సత్యనారాయణ నూతనంగా ఏర్పాటు చేసిన మేడిప్లస్ మెడికల్ షాప్ ను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ మందులపై మంచి అవగాహన కలిగిన సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలిపారు. వలిగొండ మండల ప్రజలు అనుభవం కలిగిన ఈ మెడికల్ స్టోర్ ను సందర్శించి సరసమైన ధరలకు అవసరమైన మందులు తీసుకోవలసిందిగా సూచించారు. అనంతరం షాప్ యజమాని ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి ఉపసర్పంచ్ మల్ల మాధవి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమానాయక్ మాజీ ఎంపీపీ నూతి



రమేష్ రాజు వాకిటి అనంతరెడ్డి చిట్టెడి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పోలేపాక జానకిరాములు నాయకులు గరిసే రవి తుమ్మల యుగేందర్ రెడ్డి చెరుకు శివయ్య గౌడ్ జక్కజుంగారెడ్డి తుమ్మల శ్రీనివాస్ మాద శంకర్ గౌడ్ కొండూరు సాయి దైవదినం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రికార్డుల మాత్రమే పరిమితమైన ప్రభుత్వ నిధులు

- రికార్డులకి పరిమిత పైన అధికారుల పనితీరు.
- గ్రామాల్లో ఖర్చవుతున్న నిధులు పక్కదారి మళ్లింపు.
- పని శూన్యం ఖర్చు రికార్డులు.
- గ్రామాల్లో పెరుగుతున్న దోమల బెడదపై ఆందోళన
- వర్షాకాలానికి ముందే పారిశుద్ధ్యంపై ఫోకస్ పెట్టాలని అధికారులకు విజ్ఞప్తి

చౌటకూర్ మే 27 ( విజన్ ఆంధ్ర ) :- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి ఏడాది భారీగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీల శుభ్రత, చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలు అధికారికంగా కొనసాగుతున్నాయని చెబుతున్నప్పటికీ, గ్రామాల్లో మాత్రం మురికి కాలువలు, చెత్తకుప్పలు, నిల్వ మురుగు నీరు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చౌటకూర్ మండలంలోని పలు గ్రామాల్లో డ్రైనేజీలు పూర్తిగా చెత్తతో నిండిపోయి కనిపిస్తున్నాయి. ప్రధాన వీధులు, బస్తీలు, కాలనీల వద్ద మురుగు నీరు సక్రమంగా వెళ్లక రోడ్లపైనే నిలుస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, మట్టి, గృహ చెత్త కాలువల్లో పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల నెలల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని పేర్కొంటున్నారు. "పారిశుద్ధ్య పనులకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు.. కానీ గ్రామాల్లో మాత్రం



ఎక్కడ చూసినా అదే చెత్త, అదే డ్రైనేజీ సమస్యలు కనిపిస్తున్నాయి" అని పలువురు గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చెత్త సేకరణ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో రోడ్ల పక్కనే చెత్త పేరుకుపోతుందని, మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద పెరుగుతోందని చెబుతున్నారు.
ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. ముందస్తుగా డ్రైనేజీలు శుభ్రం చేయకపోతే భారీ వర్షాల సమయంలో కాలనీలు ముంపుకు గురికావడం, మురుగు నీరు ఇండ్లలోకి చేరడం, దోమల వ్యాప్తి పెరగడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. నిల్వ మురుగు నీటి కారణంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ వంటి వ్యాధులు వ్యాపించే అవకాశముందని వైద్య నిపుణులు సూచిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.
ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ జరుగుతోందా..? ఖర్చవుతున్న నిధులకు అనుగుణంగా ఫలితాలు కనిపిస్తున్నాయా..? అనే ప్రశ్నలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల అప్పుడప్పుడు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ అవి తాత్కాలికంగానే మిగిలిపోతున్నాయని, శాశ్వత ప్రణాళిక లేకపోవడంతో సమస్యలు మళ్లీ మళ్లీ పునరావృతమవుతున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.
గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలానికి ముందే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
"పారిశుద్ధ్యానికి ఖర్చవుతున్న నిధుల ప్రభావం కేవలం రికార్డులకే పరిమితం కాకుండా గ్రామాల్లో స్పష్టంగా కనిపించాలి అని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 27: కైతలాపూర్ డివిజన్ పరిధిలో ని ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ లో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన సందర్భంగా కైతలాపూర్ డివిజన్ లో పలు కాలనీ వాసులు మరియు రాజకీయ ప్రముఖులు స్నేహితులు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, కోడిచెర్ల మహేందర్ ,తూము శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు , ఎ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,గుడెప్ నాగారజ్, గాలిబాలాజీ, శేరి సతీష్ రెడ్డి,పుష్ప రెడ్డి,యాదగిరి, తూము మనోజ్ కుమార్,దినేష్,ప్రతాప్ రెడ్డి,రాచమల్ల శేఖర్ గౌడ్,రమేష్,కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, అసిఫ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు నాటే సీజన్లో ఎరువుల కొరత.. రైతుల్లో ఆందోళన

మర్పల్లి, మే 27 (విజన్ ఆంధ్ర) వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులు విత్తనాల నాటేందుకు తమ పొలాలను దున్ని సిద్ధంగా ఉంచిన తరుణంలో, ప్రస్తుతం మార్కెట్లో డిఏపీ, యూరియా వంటి ప్రధాన ఎరువులు అందుబాటులో లేకపోవడం రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విత్తనాలు నాటే సమయం దగ్గరపడుతున్నా ఎరువుల కొరత కారణంగా రైతులు వ్యవసాయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు రైతులు ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు ఎరువులు కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ముందస్తుగా ఎరువుల నిల్వలు ఏర్పాటు చేసి రైతులకు సకాలంలో సరఫరా చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల కొరత తీవ్రంగా కనిపిస్తోందని రైతులు చెబుతున్నారు. ఒకవైపు వర్షాలు ప్రారంభమవుతుండగా మరోవైపు ఎరువులు దొరక్కపోవడంతో పంటల సాగుపై అనిశ్చితి నెలకొంది. పొలాలు సిద్ధం చేశాం విత్తనాలు కూడా తెచ్చుకున్నాం కానీ డిఏపీ, యూరియా లేక సాగు ఎలా ప్రారంభించాలి అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మండలంలోని ఎరువుల కొరతను నివారించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# ఒంటికాలు పై విఓఏ ల వినూత్న నిరసన – 9వ రోజుకు చేరిన విఓఏ ల నిరవధిక సమ్మె

నిర్మల్. మే 27. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల ఐకేపీ విఓఏ లు తమ డిమాండ్ ల సాధనకై చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. తమను ప్రభుత్వం దశాబ్దాలుగా వెట్టిచాకిరీ చేయిస్తోందని 26 వేల వేతనం తమ బ్యాంక్ అకౌంట్ ల ద్వారా చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, 20 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలనీ ఈరోజు ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. విఓఏ ల మండల అధ్యక్షులు నాగుల ప్రభాకర్ మాట్లాడుతూ తమకు ప్రభుత్వం విఓ ద్వారా చెల్లెస్తున్న 5 వేల వేతనం పెరిగిన ధరల దృశ్యా ఒక జత బట్టలకే సరిపోవడం లేదని ఇక తమ కుటుంబాలను ఎలా పోషించాలని ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందన్న ఆశతో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నామనీ ప్రభుత్వం తమను అర్థం చేసుకోవాలనీ, తమ డిమాండ్ లు నెరవేరేవరకూ సమ్మె విరమించబోమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విఓఏ లు అందరూ పాల్గొన్నారు

## రైతులారా, ఆందోళన చెందకండి!

తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించి, మీ పంటను రక్షించే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది. ఇప్పటికే 9,214 మెట్రిక్ టన్నుల పంట రక్షించబడింది, రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వము. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సేకరణ సాఫీగా సాగుతోంది. దయచేసి సహకరించండి! హెల్ప్‌లైన్: 1967

# త్యాగానికి మారు పేరు రమాబాయ్ అంబేద్కర్...కర్క శివశంకర్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 27: గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏ.ఐ.ఏ.వై యస్)అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో మాత రమాబాయ్ అంబేద్కర్ 91వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కశివశంకర్ విచ్చేసి రమబాయ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ మాత రమబాయ్ అంబేద్కర్ అంటే ఒక త్యాగం, ఒక పోరాటం ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుంది అనేదానికి రమబాయ్ జీవితమే ఉదాహరణ. చిన్న తనంలోనే అంబేద్కర్ ను బొంబాయి ఫిష్ మార్కెట్ లో వివాహం చేసుకొనే సమయానికి ఆమే వయస్సు తొమ్మిది సంవత్సరాలు ఉన్నత చదువుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళ్ళినప్పుడు ఇంటి భాధ్యత తీసుకొని పిడుకలు అమ్మి కుటుంబంతో బాటు వచ్చిన డబ్బులు



అంబేద్కర్ చదువులకు పంపేదని, రమబాయ్ కి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లల మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యం పడక బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమబాయ్ అంబేద్కర్ అని వారు తెలిపారు. తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూస్తూ తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుంది. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లెదు. చివరికి ఈ పోరాటం లో అలిసి జబ్బుపడి చివరగా 1935 మే 27వ తేదీన విషజ్వరంతో మరణించింది. చనిపోయే సమయానికి ఆమె వయస్సు 35 సంవత్సరాలు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, ఓబీసీ రాష్ట్ర నాయకులు భాశెట్టి నర్సింగరావు, ప్రకాష్ ముదిరాజ్, కర్క శివశంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల రాజు, కర్క నర్సింగరావు, బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు శారదా, గురజాల నాగరాజ్, హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు సురేష్, వడ్డే నాగార్జున, ఐ.సి.డి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా, కృష్ణయ్య, రాజనర్సింహా, గ్యానం, బొమ్మర్ది విజయ్, కర్కమహేష్, గురజాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో వెలిసిన శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం

కాణిపాకం మే 26 విజన్ ఆంధ్ర ప్రతినిధి చిత్తూరు జిల్లా ఐడియాల మండలం కానిపాకం గ్రామంలో వెలిసిన శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం గతంలో కేవలం 89 సెంట్లు భూమి ఉండేది గుడి ఇరుకుగాను కోనేరు ఇరుకుగాను ఉన్న సమయంలో గుడి చుట్టూ రైతుల భూములు వ్యవసాయ భూమి చెరుకు తోటలో ఉండేవి స్వామివారి మహిమ వలన దినదినాభివృద్ధి చెందుతున్న స్వామి వారిపై భక్తి పెరగడంతో భక్తులు పెరగడంతో ఆ భూమి భక్తులకు సరిపడేది కాదు తొక్కి సెటలాటలు జరుగుతుండేవి అలాంటి సమయంలో చుట్టుపక్కల గ్రామాలు ఉదయదారులుగా వ్యవహరించి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఒక్కొక కులము వారు ఒక రోజు బ్రహ్మోత్సవాలకు అయ్యే ఖర్చులే భరించేవారు అలాగా స్వామి వారిపై ఉన్న భక్తితో భక్తులు విపరీతంగా పెరిగిపోయారు దీనిని దృష్టిలో ఉంచుకొని అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే స్వర్గీయ రామ్మూర్తి నాయుడు ఇట్ల రైతులను ఒప్పించి గుడి పక్కన వేపారు చిన్న వ్యాపారుదారులు సమయమైన పరిస్థితి గుడి పక్కన ఉన్న వారందరినీ ఖాళీ చేయడం జరిగింది కానీ అప్పటికి స్థలము సరిపోక భక్తులు చాలా ఇబ్బంది పడేవారు దీని గమనించిన స్వామి పై ఉన్న భక్తితో అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామమూర్తి నాయుడు మొదటిసారిగా గుడి పక్కన ఉన్న రైతుల భూములను తొమ్మిది ఎకరాలు గుడికి ఇవ్వాలని రైతులను ఒప్పించి భూమి ఇచ్చిన రైతులకు శాశ్వత ఉద్యోగాలు అలాగే 20 సెంట్లు పై గుడికి ఇచ్చిన వారికి జీవనోపాధి కొరకు ఒక్కొక్క రూమును ఇస్తామని ఆరోజు మాట ఇవ్వడం జరిగింది. ఆరోజుల్లో ఒక ఎకరానికి 70 వేల రూపాయలు మాత్రం ఇవ్వడం జరిగింది కొందరు రైతులు ఆ డబ్బులు తీసుకోలేదు మళ్లీ పెడతా 11 ఎకరాలు భూమిని దేవస్థానం వారు స్వాధీనపరుచుకున్నారు రెండు విడుదల స్వామి వారికి 20 ఎకరాల భూమి ఇచ్చిన రైతులకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వీరికి శాశ్వత ఉద్యోగాలు ఇవ్వలేదు రూములు ఇవ్వలేదు గత 22న సంవత్సరాలనుండి కాంటాక్ట్ బేస్ పై ఉద్యోగంలో తీసుకొని నేటికీ వీరికి 13000 14000 మాత్రమే జీతాలు ఇస్తున్నారు ఎంత దారుణమంటే ఇది అయిదు కార్లకే తెలియాలి గత 22 సంవత్సరాలు నుండి వీరి దగ్గర పెట్టి చాకిరీ చేసుకుంటూ గుడికి నీకు సంబంధం లేదని అతి అతి దారుణంగా మోసం చేస్తున్నారు అధికారులు ఇంకైనా ఈ భూమినిచ్చిన రైతులపై దయ సూపి 18 మందిలో ఒక ఇద్దరు చనిపోయారు ఇకనైనా వయసు మీరున వీరికి కనీస వేతనం ఇచ్చి వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని భక్తులు ఇటు స్థానిక నాయకులు కోరుచున్నారు ఎంతమంది నాయకులు వచ్చినా ఎందురు అధికారులు మారినా మా బ్రతుకులు మారవాణి భూములు ఇచ్చిన రైతులు కంటతడి పెడుతున్నారు శ్రీ స్వయంభు వినాయక స్వామి దేశ విశేషాలు స్వామివారి మహిమలను ప్రాశస్యమును తెలియజేయుటకు భక్తులు మెరుగైన సేవలు సౌకర్యాలు ఉండాలని రైతులు తమ భూములు ఇస్తే మాకు జరిగే అన్యాయాన్ని స్వామివారి తీర్చాలని స్వామివారిని కోరుకుంటున్నారు

# పేదల ఇండ్ల స్థలాలను కబ్జా చేసిన పాత్రికేయుడు ..!

**- అన్నీ తెలిసిన అధికారుల మౌనం ఇంకెన్ని రోజులు?**

**- ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా ఇచ్చిన ఇళ్ల స్థలాలను క్రయవిక్రయాలు చేయొచ్చా?**

**- అ స్థలాలను గ్రామపంచాయతీ అధికారులు పేరు మార్పిడి చేయవచ్చా?**

**- అదే పాత్రికేయుడు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ దివ్యాంగుల పింఛన్ తీసుకుంటున్న వైనం**

భీమదేవరపల్లి మే 27 (విజన్ ఆంధ్ర ) : ఏప్రిల్ 20 విజన్ ఆంధ్రాలో ప్రచురించిన కథనం కొనసాగుతుంది సదరు పాత్రికేయుడు ముల్కనూర్ బీసీ కాలనీ కి సంబంధించిన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 60/దీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం 1995 నుండి 2004 మధ్యకాలంలో “అందరికీ ఇల్లు- ఆత్మగౌరవం”దానిని ఎన్టీఆర్ గృహ పథకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించింది. ఆ ఇండ్ల స్థలాలపై కన్ను వేసిన పాత్రికేయుడు కబ్జా చేసి 2013 మరియు 14 కాలంలో దాదాపు రెండున్నర గుంటల స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా ఇల్లు నిర్మించుకొని ఆ తరువాత దానిపై 2014 మరియు 15 మధ్యకాలంలో ప్రభుత్వ అధికారిని ప్రలోభాలకు గురిచేసి ఇంటి నెంబరు 10-319/దీ గా నమోదు చేయించుకున్నాడు. 2020 లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అసెస్మెంట్ నెంబర్ 32 0 0 97 30 28 1 8 పొందాడు. అదేవిధంగా కోటగడ్డ కాలనీలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు అవసర నిమిత్తం అమ్ముకున్న రెండు ఇండ్లను కొనుగోలు చేసి 10-148/1/4 అసెస్మెంట్ నెంబర్ 32 00 97 30 25 94 గా పొంది. సంబంధిత గ్రామపంచాయతీ ముల్కనూరులో తన పేరు మీద నమోదు చేసుకున్నాడు. ఇప్పుడు తన పేరు మీద ఆ రెండు ఇండ్ల ఇంటి పన్ను నల్ల పన్ను కడుతున్నాడు రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదల ఇండ్లను నేలమట్టం చేసిన ప్రభుత్వం ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మించుకున్న పాత్రికేయుని ఇల్లును కూడా అలానే కూల్చగలదా? లేదా ఆ పాత్రికేయునికి అధికారులు మరియు పాలకవర్గం అండగా నిలబడుతుందా? ఇలా పేరు మార్పిడి చేసిన గ్రామపంచాయతీ అధికారులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్య తీసుకోనున్నారు?

### -ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తప్పుదోవ పాత్రికేయుడు

ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలబడుతూ ఆసరా పింఛన్ ఇస్తుంది. దానిని కూడా అట్టహాసం చేస్తూ అదే పాత్రికేయుడు తన తెలివితేటలతో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాడు. తనకు ఎలాంటి అంగవైకల్యం లేకున్నా కూడా ప్రభుత్వ వైద్యుల సహాయంతో తనకు 59 శాతం అంగవైకల్యం ఉందని పత్రాలను సృష్టించి ఐడి నెంబర్ 20 25 15 600 90 11 26 21 నీ 23/02/2019 లో తీసుకొని సంబంధింత పత్రాలతో గత ఏడు సంవత్సరాల నుండి పింఛన్ పొందుతున్నాడు. దీనివలన నిజమైన దివ్యాంగులు పొందవలసిన లాభాలను ఇలాంటి దొంగ దివ్యాంగుడు పొందుతున్నాడు. ఇలాంటి వాళ్లనే అర్హులైన వారికి పింఛన్లు అందరి ద్రాక్షలా మిగిలిపోతున్నాయి. అతనికి ఎలాంటి అంగవైకల్యం లేకున్నాదానికిసంబంధించినపత్రాలను ఆమోదించినవైద్యసిబ్బందిపై మరియు అతనికి పింఛన్ మంజూరు చేసిన అధికారులపై తగిన చర్య తీసుకోవాలని మండలంలోని ప్రజలు భావిస్తున్నారు అతనిపై ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది . ఇప్పటికైనా అధికారులు ఆ పాత్రికేయునిపై తగిన చర్య తీసుకోగలరని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజలకు అండగా నిలబడాల్సిన పాత్రికేయులే ఇలాంటి తప్పుడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సరైనది కాదని భావిస్తున్నారు

## ఆధునిక సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించాలి : ఎమ్మెల్యే.



పరిగి, మే 27(విజన్ ఆంధ్ర ): రైతులకు 50 శాతం సబ్సిడిపై పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమం బుధవారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రైతులకు పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం పరిగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి,
ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల హవా

భీమదేవరపల్లి మే 27 (విజన్ ఆంధ్ర) : భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని గ్రామ కాంగ్రెస్ నాయకుడు మ్యాక వంశీ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపులు రాత్రి 10 గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా, స్థానికంగా 9 గంటలకే మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బెల్ట్ షాపుల ద్వారా అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. బెల్ట్ షాపులను ప్రోత్సహించడం వల్ల గ్రామ యువత మద్యం బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను మూసివేసి యువతను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్థానిక, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు...

**స్థానిక, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు...శుభ పరిణామం..**

**టిడిపి రాష్ట్ర మహిళా నేత పుష్పావతి యాదవ్**

**38,39,40,41 క్లస్టర్ల వర్చువల్ మహానాడు మొదటి రోజు విజయవంతం...**

తిరుపతి, మే 27 : తెలుగుదేశం పార్టీ మొదటి నాడు మహానాడు సమావేశంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహిళలకు స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పిస్తామని ప్రతిపాదన చేయడం శుభ పరిణామమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ మహిళా నేత వి పుష్పావతి యాదవ్ చెప్పారు. 11వ క్లస్టర్ ఇన్చార్జి అయిన పుష్పావతి యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజుల మహానాడు కార్యక్రమంలో భాగంగా బుధవారం చెన్నారెడ్డి కాలనీలోని కమ్యూనిటీ హాలులో 38, 39, 40, 41 క్లస్టర్లకు చెందిన టిడిపి వర్చువల్ మహానాడు కార్యక్రమం జరిగింది. మొదటగా టిడిపి జాతీయ జెండాను పుష్పావతి యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనభాక లక్ష్మీ, నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు పర్వీన్ తాజ్ చేతుల మీదుగా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కూడా కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న వర్చువల్ మహానాడు ను పరిశీలించి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావడంతో వారంతా పుష్పావతి యాదవ్ ను అభినందించారు. మొదటి రోజు మహానాడు వర్చువల్ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మొదటిరోజు సమావేశంలో పార్టీ సిద్ధాంతాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం పై నాయకులు విస్తృతంగా ప్రసంగించారు. వర్చువల్ ప్రసారాల ద్వారా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ల ప్రసంగాలతో పాటు ముఖ్య నేతల సందేశాలను కమ్యూనిటీ హాల్ నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, పర్వీన్ తాజ్ లు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. చెన్నారెడ్డి కాలనీ కమ్యూనిటీ హాలులో నాలుగు కస్టర్లకు సంబంధించి వర్చువల్ టిడిపి మహానాడుకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు అవడం పట్ల 11 వ క్లస్టర్ ఇంచార్జ పుష్పావతి యాదవ్ ను వారు ప్రత్యేకంగా అభినందించి అక్కడున్న వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. మధ్యాహ్నం అక్కడికి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పుష్పవతి యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు గతంలో స్వయంగా అక్కడికి వెళ్లి వీక్షించే వారన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ల ఆలోచనలతో ప్రతి నగరంలో పట్టణంలో నియోజకవర్గ కేంద్రాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు వీక్షించేలా ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయడం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరికి పార్టీ జెండాను చూస్తే నమ్మకం భరోసా కలుగుతుందని చెప్పారు. రాజకీయాలలో మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎప్పటికీ పేదల పక్షాన నిలబడే పార్టీ అని పుష్పావతి యాదవ్ గుర్తు చేశారు. 38 వ క్లస్టర్ ఇంచార్జ సంతోష్ కుమార్, యూనిట్ ఇంచార్జ సందీప్, కో యూనిట్ ఇంచార్జ విశ్వనాథ్, 39వ క్లస్టర్ ఇంచార్జ ధర్మారెడ్డి, యూనిట్ ఇన్చార్జి మురుగ, ప్రధాన కార్యదర్శి రాధిక, 40వ క్లస్టర్ ఇంచార్జ బాలాజీ, రాజకుమార్, నారాయణ 41వ క్లస్టర్ జయ ప్రకాష్ ప్రధాన కార్యదర్శి మురళి, యూనిట్ ఇన్చార్జి కెవి రమణ సూర్యకుమారి రాయల్, రేవతి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులు

**- మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఘన ప్రారంభం**

**- ప్రజా రవాణాలో కొత్త అధ్యాయం.. కాలుష్య రహిత నగర దిశగా కీలక అడుగు**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 27: హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే దిశగా కూకట్‌పల్లి డిపోకు 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను కేటాయిస్తూ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్టీసీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 545 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ నగర పరిధిలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను కూడా అదే స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, కాలుష్య రహిత, ఆధునిక రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని బండి రమేష్ తెలిపారు. త్వరలోనే పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గిందని, కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వాములుగా నిలబెట్టామని పేర్కొన్నారు. మహిళల భద్రత, సౌకర్యం, భాగస్వామ్యం పెంపు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. కూకట్‌పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి కూకట్‌పల్లి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో కాలుష్య రహిత ప్రజా రవాణా కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈవీ బస్సుల ప్రారంభంతో కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన, పర్యావరణ హితమైన ప్రయాణ సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# మీ సురక్ష పై అవగాహన

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి సీపీ సుమతి

విజన్ ఆంధ్ర(27) మల్కాజిగిరి : మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహించిన, మీ సురక్ష అవగాహన కార్యక్రమం పోలీస్ శాఖ నిర్వ హించింది, నేరేడ్మెట్ పోలీసుల ఆధ్వర్యంలో సాయినాథ పురంలోని ప్రశాంత్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలు కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల నుంచి మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి బి. సుమతి, మాట్లాడుతూ. మీ సురక్ష యాప్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, అత్య వసర పరిస్థితుల్లో పోలీసులను వేగంగా సంప్రదించే విధానాన్ని వివరించారు, అలాగే రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఫోన్ కాల్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా మోసాల నుంచి ఎలా జాగ్రత్త పడాలో ప్రజలకు అవగాహన కల్పించారు, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకుండా, వ్యక్తిగత వివరాలను ఎవరికీ పంచు కోవద్దని సూచించారు, ఈ కార్యక్రమాన్ని నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో, మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఏసీపీ యాదగిరి రెడ్డి, సైబర్ క్రైమ్ అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు, ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను అధికారులు వివరించగా, హాజరైన ప్రజలు ఆసక్తిగా విన్నారు, ప్రజల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని పలువురు అభిప్రాయ పడ్డారు

# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

వాజేడు,మే27(విజన్ ఆంధ్ర): చెరుకూరు–ధర్మవరం రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని వాజేడు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం చెరుకూరు 163వ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే విస్తరించి, ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. చెరుకూరు జాతీయ రహదారిపై ధర్నా జరగడంతో భారీ వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తన సిబ్బందితో చెరుకూరు చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే శేరిలింగంపల్లి ప్రగతి

**- రాజకీయాల్లో ఓనమాలు నేర్పిన ఆరాధ్యదైవం ఎన్టీఆర్**

**- మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానాయకుడు**


**- తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన కీర్తి చిరస్థాయి**

**- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మధుర స్మృతులు గుర్తుచేసుకున్న అరికెపూడి గాంధీ**

**- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎదిగానన్న గాంధీ**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 27: తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు.. సంక్షేమానికి సరికొత్త నిర్వచనం చెబుతూ రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ అంటే ఒక పేరు కాదు.. ప్రగతికి, పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహానాయకుడితో తనకున్న అనుబంధాన్ని శేరిలింగంపల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మీడియాతో పంచుకున్నారు. ఆయన స్ఫూర్తి, ఆశయాలే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచి అంటూ ఆయన ప్రవేశపెట్టిన చారిత్రాత్మక సంస్కరణలను గాంధీ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు.

శేరిలింగంపల్లి: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన వెండితెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నెమరువేసుకున్నారు. మే 28న ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులర్పించారు. రాజకీయాల్లో తనకు ఓనమాలు



నేర్పిన ఆదర్శమూర్తి ఆయనేనని, ఆయన ఆశయాలు, విలువలే పునాదిగా నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుపుతున్నట్లు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, నేడు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్నానంటే దానికి ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తి, ఆయనతో సాగిన మధుర క్షణాలే కారణమని వెల్లడించారు.

రాముడు, కృష్ణుడు అంటే ఇలాగే ఉంటారనేలా కోట్లాది మంది హృదయాల్లో ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ రూపం అజరామరమని కొనియాడారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా, రాజకీయాల్లోకి ప్రవేశించి నిఖార్సయిన పేదల పక్షపాతిగా నిలిచారని స్పష్టం చేశారు. పేదవాడి ఆకలి తీర్చడమే పరమావధిగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి బృహత్తర సామాజిక పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నతుడని శ్లాఘించారు. పరిపాలనా వికేంద్రీకరణకు అద్దం పడుతూ బ్రిటీష్ కాలం నాటి పాత తాలూకా వ్యవస్థను ధైర్యంగా రద్దు చేసి, మండల వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఆ మహానాయకుడిదేనని గుర్తుచేశారు. దీనితో పాటుగా, సమాజంలో సగభాగమైన మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆడపిల్లలకు సైతం వారసత్వ ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చారిత్రాత్మక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. ఈ విప్లవాత్మక సంస్కరణల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా గ్రామీణ ప్రజల చెంతకు చేర్చి, దేశవ్యాప్తంగా భారీ రాజకీయ, సామాజిక మార్పులకు నాంది పలికారని విశ్లేషించారు.

ఎన్టీఆర్ ఆశయాల వెల్లువలో ప్రభావితమై రాజకీయాల్లోకి వచ్చిన లక్షలాది మంది యువకుల్లో తాను ముందు వరుసలో ఉంటానని అరికెపూడి గాంధీ సగర్వంగా ప్రకటించారు. ఆ మహానుభావుడిని పలు దఫాలుగా ప్రత్యక్షంగా కలుసుకునే అరుదైన అదృష్టం తనకు దక్కిందని, ఆ తీపి గుర్తులు తన జీవితాంతం నిలిచిపోతాయని భావోద్వేగానికి లోనయ్యారు. అసలైన ప్రజా నాయకుడు ప్రజల మధ్య ఎలా ఉండాలి, వారి సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే అత్యున్నత విలువలను ఎన్టీఆర్ ను చూసే నేర్చుకున్నట్లు చెప్పారు. ఆ మహానాయకుడి నీడన రాజకీయ పాఠాలు నేర్చుకోవడం, ఆయన అడుగుజాడల్లో నడవడం తన జీవితానికి దక్కిన అత్యంత అద్భుత వరంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే ఆఖరి వ్యక్తి ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి, ఆయన ప్రతిష్ట అజరామరంగా వెలుగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. నాడు యువతలో ఆయన నింపిన చైతన్యం, నేర్పిన రాజకీయ విలువలను నేటికీ తూచా తప్పకుండా పాటిస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆశయాల బలమే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు తనకు కొండంత అండగా నిలుస్తోందని వివరించారు. ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన చూపిన ప్రజా సంక్షేమ బాటలోనే పయనిస్తూ, నియోజకవర్గ సమగ్ర ప్రగతికి పునరంకితం అవుతామని ఉద్ఘాటించారు.

## దేశ అభివృద్ధి కి బలమైన పునాదులు వేసిన నాయకుడు జవహర్ లాల్ నెహ్రూ - డీసీసీ డా నరేష్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, (విజన్ ఆంధ్ర) దేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాత, భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ డా నరేష్ జాదవ్ ఉ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలతో ఘనమైన నివాళులర్పించారు.

స్వాతంత్రం వచ్చిన తర్వాత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ పురోగతికి నెహ్రూ దూరదృష్టితో రూపొందించిన ప్రణాళికలు, ఆయన పాటించిన ప్రజాస్వామ్య విలువలు, శాంతి, విజ్ఞాన-సాంకేతిక రంగాల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని దేశంలో ఐఐటీ లాంటి సంస్థలు స్థాపించిన ఘనత జవహర్ లాల్ నెహ్రూ కి దక్కుతుందని భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచిన నెహ్రూ ఆశయాలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్ పాషా , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్ , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు ధర్మపురి చంద్రశేఖర్ , గౌరి సంజయ్ కుమార్ ,మందకిని , మాజీ డిటిడి బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ ,గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దౌలత్ రావు , మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.కడప జిల్లా గ్రామీణ విలేఖరులకు ఈ నెల 30,31 తేదీల్లో పునశ్చరణ తరగతులు.

**- వై.ఎస్.ఆర్.కడప జిల్లా 'జిల్లా పరిషత్ సమావేశ మందిరం' లో సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహణ.**

**- సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్.**



కడప, మే 27 (విజన్ ఆంధ్ర)సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్. కడప జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వై.ఎస్.ఆర్. కడప జిల్లా జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో ఈ తరగతులు ఈ నెల 30,31 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా పత్రికా కథనాల కు సంబంధించి వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తు న్నామని వెల్లడించారు.

వార్తా కథనాలు రాయడం లో "కృత్రిమ మేధ" (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) వంటి ఆధునిక పద్ధతుల వినియోగాన్ని గురించి ఈ తరగతుల్లో వివరించడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశం పై సీనియర్ జర్నలిస్టు శ్రీ విజయకుమార్ కుర్రా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరంగా తెలియచేస్తారని ఆయన తెలిపారు. గ్రామీణ రిపోర్టింగ్ లో మెళుకువలు, విలేఖరుల నుంచి డెస్క్ ఏమి కోరుకుంటుంది అనే అంశాల పై, "క్రైమ్ రిపోర్టింగ్" పై మెళకువలు, "పత్రికా భాష" వంటి అంశాల పై రెండురోజుల పునశ్చరణ తరగతుల్లో గ్రామీణ విలేఖరులకు పూర్తి స్థాయి శిక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ లో పాల్గొన్న గ్రామీణ జర్నలిస్టులకు సి.ఆర్.మీడియా అకాడమీ తరపున "సర్టిఫికెట్లు" ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణలో పాల్గొన దలచిన గ్రామీణ విలేఖరులు తమ వివరాలు ఈ నెల 27 వ తేదీ లోపు దిగువ పేర్కొన్న "ఆన్ లైన్ లింక్ (గూగుల్ షీట్)" లో నమోదు చేసుకోవాలని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ సూచించారు.

## విజయాలకు నిలయంగా ఎక్సలెంట్ భాషా హైస్కూల్...

- ఎక్సలెంట్ స్కూల్ ప్రస్థానం...

మూడు దశాబ్దాల క్రితం ఒక సాధారణ ఉపాధ్యాయుడి మదిలో నా ప్రాంత పేద ప్రజల పిల్లలకు సేవ చేయాలి నాకు ఉన్న అక్షర జ్ఞానాన్ని పిల్లలకు పంచాలి అనే దృఢ సంకల్పంతో మూడు దశాబ్దాల క్రితం మణుగూరు ప్రాంతానికి చెందిన అఫ్జల్ భాషా మణుగూరు ప్రాంతంలో ఎక్సలెంట్ స్కూల్ అనే పేరుతో పైలెట్ కాలనీలో ప్రారంభించారు. ప్రారంభం మొదలుకొని నేటి వరకు ఎలాంటి ఆటంకాలు అవరోధాలు వివాదాలు లేకుండా మణుగూరు ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తూ ఎన్నో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. అకస్మాత్తుగా ఆయన మరణానంతరం అఫ్జల్ భాషా వారసులు ఖాదర్, యూసఫ్ షరీఫ్, గబ్బర్ షరీఫ్ లు తండ్రి బాధ్యతలను తీసుకొని ఎక్సలెంట్ ని విస్తరింపజేశారు. విస్తరణలో భాగంగా పైలెట్ కాలనీ మొదలుకొని, బాంబే కాలనీ, సి టైపు, అశ్వాపురం, పినపాక, ఇల్లందు ప్రాంతాలలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గా ఏర్పడి కార్పొరేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లుగా ఇంజనీర్లుగా గ్రూప్1 ఆఫీసర్లుగా ఈ పోటీ ప్రపంచంలో నిలబెట్టింది. అంతేకాకుండా విద్యార్థి పోటీ పరీక్షల్లో వరుసగా స్టేట్ ర్యాంకులు, రాజీవ్ ఐఐటి జాతీయస్థాయి ఇంటింటా ఇన్నోవేషన్ ఇన్స్పైర్ అవార్డులను వరుసగా మూడుసార్లు పొందారు. ప్రతి సంవత్సరం నవోదయాలో ఎంట్రన్స్ పరీక్షలో చోటు దక్కించుకుంటున్నారు. సైనిక్ స్కూల్లో కూడా ఇటు సంపాదించిన ఘనత ఎక్సలెంట్ భాషా హై స్కూల్ అని చెప్పవచ్చు ఇలా ఎన్నో అవార్డులు ర్యాంకులు పొంది జిల్లాలో తమదైన ముద్ర వేసుకున్నారు. ఎక్సలెంట్ సేవలు ఒక ప్రాంత ప్రాంతానికే పరిమితం కాకూడదని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ గా ఏర్పడి ఏడూళ్ల బయ్యారం , ఇల్లెందు , అశ్వాపురం మండలంలో కూడా బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం జరిగింది. నేడు కరకగూడెం ,రాజుపేట మండలాల్లో కూడా పేదవారికి దగ్గరగా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకొని మారుమూల పల్లెల్లో కూడా ఎక్సలెంట్ స్కూల్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించారు.మూడు దశాబ్దాలలో వారు పినపాక నియోజకవర్గం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారికి వారే సాటి అని 8 బ్రాంచ్ లు నాణ్యమైన విద్యను అందిస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు.

- ఏడూళ్ల బయ్యారం బ్రాంచ్...

పినపాక మండల ప్రాంతంలో దశాబ్ద కాలం క్రితం ఈ ప్రాంత వాసులకు అందని ద్రాక్షలా ఉన్న కార్పొరేట్ విద్య ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏడూళ్ల బయ్యారం భాషాహై స్కూల్ స్థాపనతో పేదవారి ఆశలు ఒక్కసారిగా చిగురించాయి. రథసారథులుగా అనుభవజ్ఞులైన మేనేజ్మెంట్ తో ఫౌండర్స్ మహమ్మద్ ఖాదర్ , గబ్బర్,యూసఫ్ షరీఫ్ సూచనలతో తల్లిదండ్రులకు ఫీజుల భారం తెలియకుండా అందరికీ విద్యను అందించే విధంగా తమ ప్రస్థానాన్ని ఏడూళ్ల బయ్యారంలో తమ తండ్రి ఎక్సలెంట్ స్కూల్ వ్యవస్థాపకులు అయిన అఫ్జల్ భాషా పేరుతో భాషా హై స్కూల్ ను ప్రారంభించారు.ఉన్నత విలువలు కలిగిన ఉపాధ్యాయులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించడం ఎక్సలెంట్ భాషా హై స్కూల్ ప్రత్యేకత తరగతి గదిలో ప్రతి విద్యార్థినీ విద్యార్థులపైన ప్రత్యేక శ్రద్ధ వహించడం పిల్లవాడి ప్రోగ్రెస్ ని తల్లిదండ్రులతో చర్చించడం వెనుకబడిన విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థిని ముందు వరుసలో నిల...

## డిసిసి చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన మొదటిరోజు మహానాడు విజయవంతం

**- పండుగను తలపించిన మహానాడు**

బద్వేలు, మే 27: (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా నేడు తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉమ్మడి కడప జిల్లాల డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మొదటిరోజు వర్చువల్ మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక రాఘవేంద్ర గ్రాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ వ్యవహరించారు.ఈ మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహానాడు పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం బద్వేల్



నియోజకవర్గంలో మహానాడు వర్చువల్ కార్యక్రమాన్ని పన్నెండు కస్టర్ల లలో కార్యక్రమ బాధ్యతలు అప్పచెప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, మంత్రి నారా లోకేష్ కు, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులకు, బద్వేల్ మహానాడు పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో నియోజకవర్గంలో పార్టీ బలుపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలోనీ బద్వేల్ లోని రాఘవేంద్ర గ్రాండ్ 1, చెన్నంపల్లి మెయిన్ రోడ్డు, అట్లూరు క్రాస్ రోడ్డు, రాఘవేంద్ర గ్రాండ్ 2, విద్యానగర్, చింతలచెరువు రామాలయం దగ్గర, బి కోడూరు, సావిశెట్టి పల్లె, నరసాపురం, పోరుమామిళ్ల, టేకూరుపేట, కలసపాడుల లోని పన్నెండు కస్టర్లలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు.ప్రజలు ఆయా ప్రాంతాల్లో వీక్షించే విధంగా భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. 12 కస్టర్లలో మహానాడు ఏర్పాట్లను పరిశీలకులు నాగేంద్ర, మంచూరి, డాక్టర్ రాజశేఖర్ పరిశీలించారు. ఈ వేసవిని దృష్టిలో పెట్టుకొని పాల్గొన్న ప్రజలకు శీతల పానీయాలు, మంచినీరు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. మహానాడు కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబు, పార్థసారథి,లాయర్ ప్రసాద్, ఆదిలక్ష్మి, అరవ శ్రీనివాసులు రెడ్డి జహంగీర్ భాష, మాసుపల్లి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.